జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం | 13 | మార్చి | 2026 ◆ పేజీలు : 13

పాఠశాలల సమీపంలోని చిరుతిండి దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి

- విద్యార్థుల ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు
- జిల్లా కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం కలెక్టరేట్: మార్చి 12:ప్రజాజ్యోతి: జిల్లాలోని బీసీ, ఎస్సీ, మైనారిటీ ఆశ్రమ పాఠశాలలు,గురుకులాలు,ఏకలవ్య పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యతపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీఓసి కార్యాలయంలో సంబంధిత జిల్లా అధికారులు, ఆహార భద్రత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం

మిగతా 2 లో...

3 లో..

అధికారులకు ఇల్లందుపై...
మమకారం ఎందుకో..!

- రెస్టారెంట్స్, హోటల్స్ ఎందుకు తనిఖీ చేయరూ?
- ఆగని డోమెస్టిక్ సిలిండర్ల వినియోగం!
- అధికారుల పరోక్ష సహకారం ఉందనే ధైర్యమా?
- కానరాని కమర్షియల్ సిలిండర్లు!
- అసలు డొమెస్టిక్ సిలిండర్లు ఎక్కడి నుంచి వస్తున్నాయో?
- ఎవరు సరఫరా చేస్తున్నారో!
- నిబంధనలకు విరుద్ధంగా డొమెస్టిక్ సిలిండర్లు వాడొచ్చా!
- అధికారుల మౌనం వెనుక ఆంతర్యమేమిటో?
- జిల్లా అధికారులు స్పందించరూ!

ఇల్లందు రెస్టారెంట్స్, హోటల్స్ లపై స్థానిక అధికారులకు ఎందుకంత మమకారమో అర్థం కాని ప్రశ్నగా మిగిలిపోయింది. అసలు ప్రభుత్వ నిబంధన ప్రకారం ప్రతి రెస్టారెంట్, హోటల్ లలో తప్పనిసరిగా కమర్షియల్ సిలిండర్ వాడాలి. కానీ సదరు రెస్టారెంట్స్, హోటల్స్ నిర్వాహకులు నిబంధనలను తుంగలో తొక్కి డొమెస్టిక్ సిలిండర్లను వినియోగించడం కండ్లకు కనిపిస్తుంది. ఇంతలా డొమెస్టిక్ సిలిండర్ల వినియోగం కొనసాగుతుంటే వాటిని అదుపు చేయాల్సిన సంబంధిత పౌరసరఫరాల శాఖ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం వెనుక పలు అనుమానాలకు ఆజ్యం పోస్తుందనే చెప్పాచ్చు. హోటల్స్, రెస్టారెంట్ లలో సంబంధిత పౌరసరఫరాల శాఖ అధికారులు ఎలాంటి తనిఖీలు చేయరనే ధీమాలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు లేకపోలేదు.

● ఇల్లందు, ప్రజాజ్యోతి

"రామయ్యా... ఇదేనా నీ పుణ్యక్షేత్రం?"

- "రామయ్యా... ఇదేనా నీ పుణ్యక్షేత్రం?"
- భద్రాచలంలో చెత్త దహనం – పొగతో భక్తులకు స్వాగతం
- కోట్లతో నిర్మించిన డంపింగ్ యార్డ్ వాడకంలో లేదు
- జనావాసాల మధ్య చెత్తకు నిప్పంటిస్తున్న నిర్వాహకులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ,మార్చి 12,ప్రజాజ్యోతి : దేశవ్యాప్తంగా పవిత్ర పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన భద్రాచలం పట్టణంలో చెత్త దహనం కారణంగా పెరుగుతున్న వాయు కాలుష్యం ప్రజలను తీవ్రంగా కలవరపెడుతోంది. లక్షలాది మంది భక్తులు దర్శనానికి వచ్చే ఈ పవిత్రక్షేత్రంలో

మిగతా 2 లో...

పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవ చేయడం ప్రజా ప్రతినిధుల బాధ్యత

- అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ
- ప్రజలకు సంక్షేమ పథకాలు చేరేలా ప్రజాప్రతినిధులు కృషి చేయాలి
- గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కీలకం
- జిల్లా కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి12, ప్రజాజ్యోతి పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవ చేయడం ప్రతి ప్రజా ప్రతినిధి బాధ్యత అని అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం క్లబ్‌లో గురువారం

మిగతా 2 లో...

డ్రగ్స్, సైబర్ క్రైమ్ పోలీసులకు బిగ్గెస్ట్ ఛాలెంజ్

- మత్తుకు బానిసలు అయితే భవిష్యత్తు అంధకారం
- విద్యార్థి దశ నుంచే లక్ష్యాలు పెట్టుకొని ముందుకు సాగాలి
- SAY NO TO DRUGS... YES TO LIFE : విద్యార్థులకు జిల్లా ఎస్పీ పిలుపు
- లక్ష్మీదేవి పల్లెలో డ్రగ్స్ పై భారీ అవగాహన సదస్సు

కొత్తగూడెం, మార్చి 12, (ప్రజాజ్యోతి) ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలో భాగంగా మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులు, స్థానికులకు అవగాహన కల్పించే కార్యక్రమం లక్ష్మీదేవిపల్లి మండలంలోని ఎస్ఎస్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. లక్ష్మీదేవిపల్లి పోలీసులు

మిగతా 2 లో...

పాఠశాలల సమీపంలోని చిరుతిండి దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి...)

నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇకపై కలుషిత ఆహార ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం పరిశుభ్రంగా, నాణ్యంగా ఉండేలా ప్రత్యేక కార్యాచరణతో నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని తెలిపారు. ఆహారం కలుషితం కావడానికి గల కారణాలను ఆహార భద్రత అధికారిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలలు, వసతి గృహాల సమీప ప్రాంతాల్లో ఉన్న చిరు తిండ్ల దుకాణాలు, ఐస్‌క్రీమ్ బండ్లు, ఇతర ఆహార విక్రయ కేంద్రాలపై ఆహార భద్రత అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. విక్రయించే ఆహార పదార్థాల గడువు తేదీలు, నాణ్యత, నిల్వ విధానాలను క్రమం తప్పకుండా పరిశీలించాలని సూచించారు. నాణ్యత లేని లేదా గడువు ముగిసిన ఆహార పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పాఠశాలలకు బయట నుండి ఆహార పదార్థాలు తీసుకురావడం అనుమతించరాదని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా పాఠశాలల వంటగదులు, భోజనశాలలు పరిశుభ్రంగా ఉండేలా సంబంధిత అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్య భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఓ సంజీవరావు, బీసీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, ఎస్సీ సంక్షేమ అధికారి శ్రీలత, ఆహార భద్రత అధికారి శరత్, ఆర్ సీఓలు , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

డ్రగ్స్, సైబర్ క్రైమ్ పోలీసులకు బిగ్గెస్ట్ ఛాలెంజ్

(మొదటి పేజీ తరువాయి...)

హైదరాబాద్ ఈగల్ టీం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసలైతే ఎవరి భవిష్యత్తైనా అంధకారమవుతుందని హెచ్చరించారు. ముఖ్యంగా విద్యార్థి దశ నుంచే స్పష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకుని వాటిని సాధించే దిశగా కష్టపడి చదవాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లల కార్యకలాపాలను ప్రతి రోజు గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రస్తుతం గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టడంలో జిల్లా పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. గత సంవత్సరం నుంచి ఇప్పటి వరకు సుమారు 6500 కిలోల గంజాయిని జిల్లా పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గంజాయి అక్రమ రవాణాలో పట్టుబడిన నిందితులపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయడమే కాకుండా వారి ఆస్తులను కూడా జప్తు చేస్తున్నట్లు చెప్పారు. యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఉందని ప్రతి ఒక్కరూ మంచి చదువు చదివి తమ తల్లిదండ్రులకు, ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై రూపొందించిన వీడియోలను ప్రదర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం పాల్గొన్న వారందరూ డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, ఫారెస్ట్ డివిజనల్ అధికారి కోటేశ్వరరావు, ఎక్సైజ్ అడిషనల్ ఎస్పీ కరంచంద్, మండల విద్యాధికారి కృష్ణయ్య, ఈగల్ టీం ఇన్‌స్పెక్టర్ రామ్ ప్రసాద్, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ అవగాహన షార్ట్ ఫిల్మ్‌తో ఆకట్టుకున్న లక్ష్మీదేవి పల్లి పోలీసులు

మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన సదస్సు కార్యక్రమంలో ప్రముఖ సినీ నటులు మరియు క్రీడాకారులు డ్రగ్స్ అవగాహన షార్ట్ ఫిల్మ్ తెరపై ప్రదర్శించిన వాటితో పాటు లక్ష్మీదేవిపల్లి మండల ఎస్.ఐ రమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే ప్రమాదాలను వివరించేందుకు వీడియో రూపంలో చిన్నపాటి స్టోరీ ప్లే ప్రదర్శించారు. ఈ సందర్భంగా యువతతో కలిసి నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమంలో ఎస్ఐ రమణారెడ్డి పోలీసుల బాధ్యత సమాజంపై ఉన్న కర్తవ్యాన్ని వివరించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ఆరోగ్యకరమైన జీవితం గడపాలని యువతకు సూచించారు. కార్యక్రమాన్ని వీక్షించిన వారు పోలీసుల ఈ ప్రయత్నాన్ని కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ ఉన్నతాధికారులు మహిళా సంఘాలు విద్యార్థినీ, విద్యార్థులు ప్రత్యేకంగా అభినందించారు.

పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవ చేయడం ప్రజా ప్రతినిధుల బాధ్యత

(మొదటి పేజీ తరువాయి...)

నిర్వహించిన సర్పంచులు, వార్డు సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధుల జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ముందుగా తన పాటతో సభలో పాల్గొన్న వారందరినీ ఉత్సాహపరిచిన అనంతరం మాట్లాడారు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేదవారికి చేరేలా ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని ఉన్నారు, రాజకీయాల్లో ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశం లభించిందంటే అది పూర్వజన్మ సుకృతంగా భావించాలని అన్నారు. అందిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సేవే లక్ష్యంగా, ప్రజల శ్రేయస్సే పరమావధిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు. పేదల అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు మరింత కృషి చేయాలని తెలిపారు . తన నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నదని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతిరోజు తెల్లవారుజామున ఐదు గంటల నుంచి పది గంటల వరకు అత్యవసర కేసులకు చికిత్స అందిస్తున్న వైద్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా దూర ప్రాంతాల నుంచి వచ్చే రోగులకు సేవలందిస్తున్న వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్ ముందుగా మండలాల వారీగా ఏర్పాటు చేసిన రిజిస్ట్రేషన్ కౌంటర్లను పరిశీలించారు. సర్పంచులు, వార్డు సభ్యులకు అందజేస్తున్న శిక్షణ కిట్లు, ఐడీ కార్డులను పరిశీలించి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. అనంతరం వైద్య శాఖ ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్స కేంద్రాన్ని సందర్శించి అత్యవసర పరిస్థితుల్లో అవసరమయ్యే మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వివిధ శాఖలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను పరిశీలించారు. శిక్షణా కేంద్రంలో మండలాల వారీగా ఏర్పాటు చేసిన సిట్టింగ్ ఏర్పాట్లను పరిశీలించి ప్రజా ప్రతినిధులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను సమర్థవంతంగా అమలు చేసేందుకు రాష్ట్ర స్థాయిలో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయబడిందన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ ఉపసంఘ సమావేశంలో ఈ కార్యక్రమానికి సంబంధించిన విధి విధానాలను చర్చించి తదుపరి కార్యాచరణపై మార్గదర్శకాలు జారీ చేశారని తెలిపారు. ఈ ఉపసంఘంలో మంత్రులు దుదిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సభ్యులుగా ఉన్నారని తెలిపారు . మార్చి 6న ప్రారంభమైన ఈ కార్యక్రమం జూన్ 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ 99 రోజుల కార్యాచరణను పలు ప్రధాన అంశాల ఆధారంగా అమలు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాల్లో పారిశుధ్యం, పెండింగ్ సమస్యల పరిష్కారం, ఆరోగ్యం, రోడ్డు భద్రత , సంక్షేమ పథకాల అమలు, బాలల భద్రత, మాదకద్రవ్యాల నివారణ, వ్యవసాయం, విద్య, యువత , క్రీడలు, మహిళల సాధికారత, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై శాఖల వారీగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఏప్రిల్ 6 నుండి 11 వరకు ఆరోగ్య కార్యక్రమాలు, ఏప్రిల్ 13 నుండి 18 వరకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు, ఏప్రిల్ 20 నుండి 25 వరకు సంక్షేమ పథకాల అమలు సమీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు పాఠశాలలు, కళాశాలల్లో "పిల్లల భద్రత – డ్రగ్స్‌కు నో" అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయని చెప్పారు. మే 4 నుండి 9 వరకు వ్యవసాయ రంగానికి సంబంధించిన కార్యక్రమాలు, మే 11 నుండి 16 వరకు విద్యా రంగంపై ప్రత్యేక సమీక్షలు, మే 18 నుండి 23 వరకు యువత , క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ కార్యక్రమాలు నిర్వహించబడతాయని అన్నారు . మే 25 నుండి 30 వరకు మహిళల సాధికారతపై ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. జూన్ 1 నుండి 12 వరకు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు ఈ కార్యక్రమం సమర్థవంతంగా అమలు కావడానికి ప్రతి మండలానికి ఒక జిల్లా స్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించామని కలెక్టర్ తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి చేరేలా చూడడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. శిక్షణలో భాగంగా పంచాయతీరాజ్ చట్టంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్ని శాఖలు తమ పరిధిలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసే విధంగా ప్రజా ప్రతినిధులకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ప్రజా ప్రతినిధులు ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను గ్రామాలు, పట్టణాల్లో అమలు చేసి అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గణేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రజా ప్రతినిధులు ,అధికారుల మధ్య సమన్వయాన్ని పెంపొందించే గొప్ప కార్యక్రమమన్నారు. వివిధ శాఖల సమస్యలను గుర్తించి వాటికి పరిష్కార మార్గాలు కనుగొనేందుకు ఈ 99 రోజుల కార్యక్రమం ఉపయోగపడుతుందని చెప్పారు. అన్ని విభాగాలు సమన్వయంతో పని చేసి ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచలో గత 27 సంవత్సరాలుగా పాలకవర్గం లేకపోవడంతో అభివృద్ధి కార్యక్రమాలు మందగించాయని, ఇప్పుడు ఎన్నికైన కార్పొరేటర్లు ఈ 99 రోజుల కార్యాచరణను సద్వినియోగం చేసుకొని డివిజన్లలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని సూచించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరువ కావడంతో పాటు గ్రామాలు, పట్టణాల్లో ఉన్న ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కరించడానికి ఇది మంచి వేదికగా ఉపయోగపడుతుందని తెలిపారు. అదనపు కలెక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ శాఖల పనితీరు, సంక్షేమ పథకాలు, సమస్యల పరిష్కార విధానాలపై అవగాహన కల్పించడమే ఈ శిక్షణ ప్రధాన లక్ష్యమన్నారు. గ్రామాల్లో లేదా పట్టణాల్లో సమస్యలు వచ్చినప్పుడు ఏ శాఖను సంప్రదించాలి, ప్రభుత్వ పథకాలను ఎలా అమలు చేయాలి అనే విషయాలను వివరంగా తెలియజేస్తామని చెప్పారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేస్తే గ్రామాలు, పట్టణాల అభివృద్ధి వేగవంతమవుతుందని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన మాట్లాడుతూ పారిశుధ్యం, విద్య, ఆరోగ్యం, సంక్షేమ కార్యక్రమాలు తదితర అంశాలపై అన్ని శాఖల అధికారులు ఈ శిక్షణలో వివరాలు అందిస్తున్నారని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ స్థాయికి తీసుకువెళ్లడంలో ప్రజా ప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. జిల్లా పరిషత్ సీఈఓ నాగలక్ష్మి మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను క్లీన్ అండ్ గ్రీన్ జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి పని చేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో భాగంగా విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళా శిశు సంక్షేమం, దివ్యాంగులు , వయోవృద్ధుల సంక్షేమ శాఖలు, గ్రామీణాభివృద్ధి సంస్థ, జిల్లా పరిషత్, పంచాయతీ రాజ్, మున్సిపాలిటీ తదితర శాఖలు తమ పరిధిలో అమలు చేస్తున్న సంక్షేమ , అభివృద్ధి కార్యక్రమాలపై తీసుకోవలసిన చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు , మాస్టర్ ట్రైనర్లు నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు వివిధ ప్రభుత్వ పథకాలు, వాటి అమలు విధానం, గ్రామాల అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలపై సమగ్ర సమాచారాన్ని అందించారు. ప్రజా ప్రతినిధులు శిక్షణా, సంక్షేమ పథకాలు,. తలెత్తిన సందేహాలను జిల్లా అధికారులు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమం లో శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ, ఏ డి ఏం ఏ జిల్లా నోడల్ అధికారి జోత్స్న, మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ లలిత కుమారి, ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర, అశ్వరావుపేట మున్సిపల్ చైర్ పర్సన్ జూపల్లి శశికళ, ,ఆర్ డి ఓ మధు, గృహ నిర్మాణ శాఖ పి డి రవీందర్ నాథ్, వైద్య శాఖ అధికారి తుకారాం రాథోడ్, డి సి హెచ్ ఓ రవిబాబు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లేనినా, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, డి పి ఓ సుధీర్ అన్ని శాఖల జిల్లా అధికారులు నూతనంగా సర్పంచులు వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు ఇల్లందుపై...

మమకారం ఎందుకో..!

● రెస్టారెంట్స్, హోటల్స్ ఎందుకు తనిఖీ చేయరూ? ● ఆగని డోమెస్టిక్ సిలిండర్ల వినియోగం! ● అధికారుల పరోక్ష సహకారం ఉందనే ధైర్యమా? ● కానరాని కమర్షియల్ సిలిండర్లు! ● అసలు డొమెస్టిక్ సిలిండర్లు ఎక్కడి నుంచి వస్తున్నాయో? ● ఎవరు సరఫరా చేస్తున్నారో! ● నిబంధనలకు విరుద్ధంగా డొమెస్టిక్ సిలిండర్లు వాడొచ్చా! ● అధికారుల మౌనం వెనుక ఆంతర్యమేమిటో? ● జిల్లా అధికారులు స్పందించరూ!

ఇల్లందు రెస్టారెంట్స్, హోటల్స్ లపై స్థానిక అధికారులకు ఎందుకంత మమకారమో అర్థం కాని ప్రశ్నగా మిగిలిపోయింది. అసలు ప్రభుత్వ నిబంధన ప్రకారం ప్రతి రెస్టారెంట్, హోటల్ లలో తప్పనిసరిగా కమర్షియల్ సిలిండర్ వాడాలి. కానీ సదరు రెస్టారెంట్స్, హోటల్స్ నిర్వాహకులు నిబంధనలను తుంగలో తొక్కి డొమెస్టిక్ సిలిండర్లను వినియోగించడం కండ్లకు కనిపిస్తుంది. ఇంతలా డొమెస్టిక్ సిలిండర్ల వినియోగం కొనసాగుతుంటే వాటిని అదుపు చేయాల్సిన సంబంధిత పౌరసరఫరాల శాఖ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం వెనుక పలు అనుమానాలకు ఆజ్యం పోస్తుందనే చెప్పాచ్చు. హోటల్స్, రెస్టారెంట్ లలో సంబంధిత పౌరసరఫరాల శాఖ అధికారులు ఎలాంటి తనిఖీలు చేయరనే ధీమాలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు లేకపోలేదు.

● ఇల్లందు, ప్రజాజ్యోతి

మరి ముఖ్యంగా రెస్టారెంట్స్, హోటల్స్ లకు డొమెస్టిక్ సిలిండర్లు ఎవరు సరఫరా చేస్తున్నారో తెలియాల్సి ఉంది. సాధారణంగా ప్రతి గ్యాస్ ఏజెన్సీకి సంబంధించిన ఖాతాదారుల వివరాల ప్రకారం సిలిండర్లను సరఫరా చేయడం జరుగుతుంది. కానీ వినియోగదారులు ప్రతి నెలకు ఒక సిలిండర్ వాడకపోవడం వల్ల వాటిని ఇలా హోటల్స్, రెస్టారెంట్స్ లకు తరలిస్తున్నట్లు సమాచారం. ప్రతిరోజు ఉదయం సుమారుగా 7 గంటలలోపే రెస్టారెంట్స్, హోటల్స్ లకు డొమెస్టిక్ సిలిండర్లు రవాణా అవుతున్నాయనేది పక్కా సమాచారం. కొన్ని గ్యాస్ ఏజెన్సీల వద్ద పనులు నిర్వహించే వ్యక్తులు రెస్టారెంట్స్, హోటల్స్ నిర్వాహకులకు నేరుగా ఫోన్ చేసి సిలిండర్లు ఏమైనా అవసరం పడతాయా అని వాకప్ చేసి మరి సరఫరా చేస్తున్నట్లు సమాచారం. ఇంతలా కమర్షియల్ సిలిండర్లకు బదులు డొమెస్టిక్ సిలిండర్ల వినియోగిస్తున్నట్లు సంబంధిత శాఖ అధికారులకు తెలిసినప్పటికీ ఏలాంటి చర్యలు తీసుకోకపోవడం ఏమిటో అర్థం కానీ పరిస్థితి నెలకొందని పలువురు ఆరోపిస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు హోటల్స్, రెస్టారెంట్స్ నిర్వాహకులతో లోపాయికారి ఒప్పందం కుదుర్చుకొని నెలవారీగా మామూలు ఇచ్చేందుకు ఒప్పందం చేసుకున్నట్లు ఇల్లందులో జోరుగా ప్రచారం జరుగుతుంది. అందువల్లనే రెస్టారెంట్స్, హోటల్స్ వైపు చూడకపోవడం ఆ ప్రచారానికి మరింత బలం చేకూరుతుందనే చెప్పొచ్చు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కమర్షియల్ సిలిండర్లకు బదులుగా డొమెస్టిక్ సిలిండర్లు వినియోగిస్తున్న రెస్టారెంట్స్, హోటల్స్ లపై స్థానిక అధికారులకు సమాచారం లేకుండా ఉన్నతాధికారులు ఆకస్మిక దాడులు జరిపితే వందల కొద్ది డొమెస్టిక్ సిలిండర్లు బయటపడటం జరుగుతుందని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా స్థానిక అధికారులకు సంబంధం లేకుండా ఉన్నతాధికారులు చొరవ చూపి ఆ దిశగా ముందుకు సాగి కమర్షియల్ సిలిండర్లను వాడకుండా డొమెస్టిక్ సిలిండర్లను వినియోగిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న రెస్టారెంట్స్, హోటల్స్ నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఆకస్మికంగా తనిఖీలు చేస్తాం:

● **జి శివ కుమార్, సివిల్ సప్లై డిటి, ఇల్లందు**

ఇల్లందులోని హోటల్స్, రెస్టారెంట్ లలో డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వినియోగిస్తున్నట్లు సమాచారం ఉంది. త్వరలోనే హోటల్స్, రెస్టారెంట్ లలో ఆకస్మికంగా తనిఖీలు చేపడతాం. డొమెస్టిక్ సిలిండర్లు వినియోగిస్తున్నట్లు తెలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటారు. హోటల్స్, రెస్టారెంట్ లలో తప్పనిసరిగా కమర్షియల్ సిలిండర్లను మాత్రమే వాడాలి. జిల్లావ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో హోటల్స్, రెస్టారెంట్ లలో తనిఖీలు చేపట్టడం జరుగుతుంది. ముఖ్యంగా గృహ అవసరాలకు వినియోగించే డొమెస్టిక్ సిలిండర్లకొరతలేదని, వినియోగదారులకు కావలసిన సిలిండర్లు అందుబాటులో ఉన్నాయి. వినియోగదారులు ఆందోళన చెందవద్దు.

"రామయ్యా... ఇదేనా నీ పుణ్యక్షేత్రం?"

(మొదటి పేజీ తరువాయి...)

చెత్తను బహిరంగంగా కాల్చడం వల్ల ఎగిసే పొగ పట్టణమంతా కమ్మేస్తోంది. "రామయ్యా---ఇదేనా నీ పుణ్యక్షేత్రం? నీ దర్శనానికి వస్తే పొగతోనే స్వాగతం పలుకుతున్నారా?" అంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణ చెత్తను శాస్త్రీయంగా నిర్వహించేందుకు కోట్ల రూపాయల ప్రజాధనంతో డంపింగ్ యార్డ్ నిర్మించినప్పటికీ అది పూర్తిస్థాయిలో వినియోగంలోకి రాకపోవడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని చెత్తను అక్కడికి తరలించకుండా జనావాసాలకు సమీపంలో వేయడం, అనంతరం దానికి నిప్పంటించడం వల్ల భద్రాచలం పట్టణం పొగతో ముసురుకుపోతోందని స్థానికులు చెబుతున్నారు. భద్రాచలంలోని కూనవరం రోడ్డులో ఉన్న సీఆర్ పీఎఫ్ క్యాంపు వెనుక కరకట్ట ప్రాంతంలో పెద్దఎత్తున చెత్తాచెదారం, వ్యర్థాలను పడేస్తున్నారు. అనంతరం వాటిని తరచూ కాల్చడం వల్ల దట్టమైన పొగ ఎగిసి గాలిలో కలసి పట్టణమంతా వ్యాపిస్తోంది. ముఖ్యంగా గాలి దిశ పట్టణం వైపు ఉండటంతో ఆ పొగ నేరుగా భద్రాచలం పట్టణంలోకి చేరి వాతావరణాన్ని పూర్తిగా కాలుష్యానికి గురి చేస్తోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ కాలుష్యంతో ముఖ్యంగా శాంతినగర్ కాలనీ, సుభాష్ నగర్ కాలనీ, కూనవరం రోడ్డులో నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పొగ కారణంగా కళ్లలో మంటలు, గొంతు ఇబ్బందులు, శ్వాస తీసుకోవడంలో సమస్యలు, అలర్జీలు వంటి ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్నవారిపై ఈ కాలుష్యం మరింత ప్రభావం చూపుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పర్యావరణ పరిరక్షణ నిబంధనల ప్రకారం చెత్తను బహిరంగంగా కాల్చడం పూర్తిగా నిషేధిత చర్య. అయినప్పటికీ పట్టణంలో నిర్లక్ష్యంగా చెత్తను కాల్చడం కొనసాగుతుండటం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని పర్యావరణ నిపుణులు పేర్కొంటున్నారు. చెత్త దహనం వల్ల విడుదలయ్యే విషపూరిత వాయువులు వాతావరణాన్ని కలుషితం చేయడమే కాకుండా ప్రజల ఆరోగ్యంపై దీర్ఘకాలిక ప్రభావం చూపే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.దేశం నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు వచ్చే భద్రాచలం వంటి పవిత్ర పుణ్యక్షేత్రంలో ఇలాంటి పరిస్థితులు నెలకొనడం పట్ల భక్తులు, స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టణం అభివృద్ధి చెందాలని ఆశించి ప్రజలు ఎన్నుకున్న పాలకవర్గం ఈ సమస్యపై ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు తీసుకోకపోవడం పట్ల కూడా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి జనావాసాల సమీపంలో చెత్త వేయడం, దానిని కాల్చడం పూర్తిగా నిలిపివేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పట్టణంలోని చెత్త మొత్తం డంపింగ్ యార్డ్ కు తరలించి శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణతో పాటు భద్రాచలం పుణ్యక్షేత్ర గౌరవాన్ని కాపాడే దిశగా అధికారులు వెంటనే కఠిన చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు

ఇల్లెందులో దొంగల హల్ చల్

- ఒకే రోజు రెండు ఇండ్లలో చోరీ
- 6.75 తులాల బంగారం, 15 తులాల వెండి, రూ. 20వేల నగదు అపహరణ

ఇల్లెందు, మార్చి 12, ప్రజాజ్యోతి: ఇల్లెందులో దొంగలు హల్ చల్ చేస్తూ గురువారం ఒకేరోజు రెండు ఇళ్లలో చోరీకి తెగబడ్డారు. తాళాలు వేసి ఉన్న ఇండ్లను టార్గెట్ చేసి ఇంటి తాళాలు పగలగొట్టి చోరీలకు పాల్పడుతున్నారు. సుభాష్‌నగర్ లో సరికొండ గోపయ్య ఇంటి తాళాలు పగలగొట్టి బీరువాను బద్దలు కొట్టి ఆరు తులాల బంగారం, 15 తులాల వెండి, రూ. 20వేల నగదును దొంగిలించినట్లు బాధితులు పేర్కొన్నారు. అదేవిధంగా సంజయ్ నగర్ లోని రామాలయం పక్కన జానీ మియా ఇంట్లో సైతం కొంత బంగారాన్ని ఎత్తుకెళ్లారు. వరుస చోరీలతో పట్టణంలోని ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పగలు దొంగలు రెక్కీలు నిర్వహిస్తూ తాళాలు వేసి ఉన్న ఇండ్లను టార్గెట్ చేస్తున్నట్లు తెలుస్తుంది. చోరీల విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రజలు విలువైన బంగారం, వెండి, నగదును వారి ఇండ్లలో ఉంచవద్దని, వెంట తీసుకువెళ్లాలని సూచించారు. అదేవిదంగా వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రజలు ముందస్తుగా పోలీస్ శాఖకు సమాచారం ఇస్తే, ఆ ఏరియాలో పోలీసుల గస్తీని పెంచుతామని తెలిపారు. బస్తీలలో అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులు సంచరిస్తున్నట్లు అనుమానం వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

ఆరోగ్యంపై ప్రతీఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

- సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో ప్రపంచ కిడ్నీ దినోత్సవం

కొత్తగూడెం సింగరేణి, మార్చి 12 – ప్రజాజ్యోతి: ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని వైద్యాధికారులు సూచించారు. కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆసుపత్రి లో గురువారం చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ .కిరణ్ రాజకుమార్ ఆదేశాల మేరకు ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా మూత్ర పిండాల వ్యాధులు, నివారణ చర్యలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భముగా డివైసిఎంఓ కే.ఎస్.విశ్వమేధి, హెల్త్ డాక్టర్ డి. లలిత మాట్లాడుతూ... ప్రతీ సంవత్సరం మార్చి నెలలోని రెండో గురువారం నాడు అంతర్జాతీయ కిడ్నీ దినోత్సవం నిర్వహించుకుంటున్నామని, 2006లో ప్రారంభమైన ఈ ఉద్యమం, 2026 నాటికి రెండు దశాబ్దాలను పూర్తి చేసుకుంటోంది అని, "అందరికీ మూత్రపిండాల ఆరోగ్యం – ప్రజల సంరక్షణ, భూమి రక్షణ" అనే నినాధం తో ఈ ఏడాది అంతర్జాతీయ కిడ్నీ దినోత్సవం నిర్వహించుకుంటున్నాం అని తెలిపారు. కిడ్నీ వ్యాధుల పట్ల అవగాహన పెంచడం మరియు నివారణాలను అందరికీ తెలియజేయటం ఈ కిడ్నీ డే యొక్క ముఖ్య ఉద్దేశం అని, మధుమేహం, అధిక రక్త పోటు, నొప్పి మాత్రలు ఎక్కువగా వేసుకోవటం ద్వారా దీర్ఘకాలిక మూత్రపిండాల వ్యాధులు వస్తాయని, కిడ్నీ వ్యాధిని "నిశ్శబ్ద వ్యాధి" అని పిలుస్తారు, ఎందుకంటే 80 శాతం కిడ్నీలు దెబ్బతినే వరకు బయటకు ఎటువంటి లక్షణాలు కనిపించవని ఏ లక్షణాలు కనిపించవు అని, కొన్ని లక్షణాలు గుర్తిచటం ద్వారా కిడ్నీ వ్యాధులబారిన పడకుండా ఉంటారని తెలుపుతూ కిడ్నీ వ్యాధుల నివారణ కొరకు క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ, బిపి, షుగర్ ను నియంత్రణలో ఉంచుకుంటూ, ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవర్చుకొని కిడ్నీలను కాపాడుకోవాలని వివరించారు. సింగరేణి ప్రధాన ఆసుపత్రి నందు కిడ్నీ వ్యాదిన పడిన వారికి ప్రత్యేక డయాలసిస్ వార్డును కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైసిఎంఓ కే.ఎస్. విశ్వమేధి, హెల్త్ డాక్టర్ డి. లలిత, మెయిన్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ జాగృతిలోకి సీపీఐ నాయకుడు వాంకుడోత్ రవి చేరిక

పాల్వంచ , మార్చి 12, ప్రజాజ్యోతి: పాల్వంచలో సీపీఐ పార్టీకి చెందిన నాయకుడు వాంకుడోత్ రవి గురువారం తన అనుచరులతో కలిసి తెలంగాణ జాగృతి సంస్థలో చేరారు. ఈ సందర్భంగా పాల్వంచ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు డి. వీరన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, మహిళా రిజర్వేషన్లు, వెలుగుమట్ల భూ బాధితులకు అండగా నిలుస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న కవితక్క పోరాట స్ఫూర్తిని చూసి తెలంగాణ జాగృతిలోకి చేరికలు శుభ పరిణామమని అన్నారు. పారిశ్రామిక ప్రాంతంగా ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పరిశ్రమలు లేక యువత ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పారిశ్రామిక అభివృద్ధి కోసం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు కూడా తగిన చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. జిల్లాలో కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, అలాగే జిల్లాకు తలమానికంగా ఉన్న సీతారామ ప్రాజెక్టు ద్వారా జిల్లాలోని ప్రజలకు మంచి నీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా తెలంగాణ జాగృతి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరాటం చేపడతామని తెలిపారు. కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయిన వాంకుడోత్ రవి తెలంగాణ జాగృతి సంస్థలో చేరడం అభినందనీయమని అన్నారు. జిల్లా వ్యాప్తంగా జాగృతి సంస్థను బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాంకుడోత్ రవి, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు లాకావత్ సురేష్, మయ్య సందీప్, భూక్యా పార్వతీ, జర్పుల శ్రావణి, వాంకుడోత్ అక్షయ, భూక్యా అఖిల తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజం కోసం విద్యార్థుల్లో అవగాహన కార్యక్రమం

- ఈగల్ ఫోర్స్ ఆధ్వర్యంలో పాఠశాలల్లో అవగాహన – ప్రధాన కూడలిలో మానవహారం

అన్నపురెడ్డిపల్లి, మార్చి 12, ప్రజా జ్యోతి: అశ్వరావుపేట నియోజకవర్గంలోని అన్నపురెడ్డిపల్లి మండలంలో డ్రగ్స్ రహిత సమాజం నిర్మాణానికి భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడినట్లు సబ్ ఇన్స్పెక్టర్ విజయసింహారెడ్డి తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో హైదరాబాద్ నుండి విచ్చేసిన ఈగల్ ఫోర్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ. పూర్ణేశ్వర్ మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అన్నపురెడ్డిపల్లి తహసిల్దార్ జి. ప్రతాప్ హాజరయ్యారు. గౌరవ అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి ఉండేటి ఆనందకుమార్, అన్నపురెడ్డిపల్లి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ మారగాని అశోక్, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రవికుమార్ పాల్గొన్నారు. మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, కుటుంబాలు మరియు సమాజంపై పడే ప్రభావం గురించి వివరించారు. యువత మంచి లక్ష్యాలను ఎంచుకుని విద్యలో ముందుకు సాగాలని అధికారులు సూచించారు. కార్యక్రమం అనంతరం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో మానవహారం నిర్వహించి డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అదేవిధంగా మధ్యాహ్నం ఎర్రగుంట ఉన్నత పాఠశాలలో కూడా డ్రగ్స్‌పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు ఆట వస్తువులను అందజేశారు. ఎర్రగుంటలో జరిగిన కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వేముల నరేష్, గ్రామ పెద్దలు వేముల రమణ, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు శంకర్ మహదేవన్, ప్రహరీ క్లబ్ సభ్యులు, జి.సి.ఇ.సి క్లబ్ సభ్యులు, శాంత కుమారి, సునంద రెడ్డి, బాబూరావు తదితరులు పాల్గొన్నారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం అందరూ కలిసి పనిచేయాలని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు మరియు ప్రజలు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేశారు.

పాల్వంచ కళా పరిషత్ ఆధ్వర్యంలో 23వ సారి ఉగాది సంబరాలకు సన్నాహాలు

పాల్వంచ , మార్చి 12, ప్రజాజ్యోతి: పాల్వంచలోని ప్రముఖ కళా సంస్థ పాల్వంచ కళాపరిషత్ ఆధ్వర్యంలో 23వ సంవత్సర ఉగాది సంబరాలను ఈనెల 19, 20, 21 తేదీలలో పట్టణంలోని వేణుగోపాల్ థియేటర్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ విషయాన్ని కళాపరిషత్ గౌరవాధ్యక్షులు డాక్టర్ బిక్కసాని సుధాకర్ రావు, అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి వేముల కొండలరావు, ఉపాధ్యక్షులు డాక్టర్ బుచ్చయ్య, కోశాధికారి టి.లింగమూర్తి వెల్లడించారు. గురువారం ఉగాది ఉత్సవాల వాల్ పోస్టర్లను డాక్టర్ సుధాకర్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్ మాట్లాడుతూ, గత 22 సంవత్సరాలుగా పాల్వంచలో కళాపరిషత్ ఆధ్వర్యంలో మూడు నుండి నాలుగు రోజులపాటు ఉగాది సంబరాలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ 23వ సంవత్సరంలో కూడా ఉగాది వేడుకలను మరింత వైభవంగా నిర్వహించేందుకు కళాపరిషత్ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టిందన్నారు. ఉగాది ఉత్సవాల ప్రారంభ దినమైన 19వ తేదీన స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు చేత ఇటీవల కార్పొరేషన్‌కు పాల్వంచ నుండి ఎన్నికైన 27 మంది కార్పొరేటర్లను ఘనంగా సన్మానించనున్నట్లు తెలిపారు. అలాగే ప్రతి సంవత్సరం రాష్ట్రస్థాయిలో ఒక ప్రముఖ వ్యక్తికి అందజేస్తున్న పాల్వంచ ఉగాది పురస్కారం 2026 ను ఈ సంవత్సరం ప్రముఖ కవి మిట్టపల్లి సురేందర్‌కు అందజేయనున్నట్లు వెల్లడించారు. ఇక రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో "యుద్ధం – శాంతి" అనే అంశంపై కథా రచన పోటీలు నిర్వహించి అందులో ఎంపికైన ఐదుగురు కవులను వేదికపై ఘనంగా సన్మానించనున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాల్లో రాష్ట్ర నలుమూలల నుండి వచ్చే కళాకారులు జానపద నృత్యాలు, భరతనాట్యం, కూచిపూడి, మిమిక్రీ, హాస్యవల్లరి, దప్పుల నృత్యం, కోలాటం, ఏకపాత్రాభినయం తదితర కళా ప్రదర్శనలు ఇవ్వనున్నారని చెప్పారు. మూడు రోజులపాటు జరిగే ఈ ఉగాది ఉత్సవాల్లో పాల్వంచ ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కళాపరిషత్ ప్రతినిధులు కోరారు.

గ్యాస్ అక్రమ నిల్వలపై కఠిన చర్యలు తీసుకుంటాం

- జిల్లా కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 12, ప్రజాజ్యోతి జిల్లాలో గ్యాస్ సిలిండర్ల అక్రమ నిల్వలు, గ్యాస్ సిలిండలను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. గురువారం ఐడీఓసి కార్యాలయంలో వ్యవసాయ శాఖ, ఇరిగేషన్ శాఖ, పౌరసరఫరాల శాఖల పనితీరుపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ సంబంధిత అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయానికి సంబంధించిన సాగుభూమి వివరాలు, ప్రస్తుత సాగు పరిస్థితులు, ప్రధాన పంటల వివరాలు, రైతులకు అందుతున్న ప్రభుత్వ పథకాల అమలు పరిస్థితులపై వ్యవసాయ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రైతుభరోసా, రైతు భీమా పథకాల అమలు, లబ్ధిదారుల సంఖ్య, రైతులకు అందుతున్న ప్రయోజనాలపై సమగ్ర సమాచారం అందించాలని సూచించారు. జిల్లాలో పంటల వారీగా సాగు విస్తీర్ణం, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై వివరాలు అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు .అదేవిధంగాఇరిగేషన్ శాఖ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో ఉన్న నీటి వనరులు, చెరువులు, కాలువలు, ప్రాజెక్టులు, వాటి పరిధిలోని ఆయకట్టు విస్తీర్ణం, సాగునీటి లభ్యత తదితర అంశాలపై సమగ్ర సమాచారం తెలుసుకొని, జిల్లాలో సాగునీటి వనరులను సమర్థవంతంగా వినియోగిస్తూ రైతులకు అవసరమైన నీటిని సకాలంలో అందించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.పౌరసరఫరాల శాఖకు సంబంధించి జిల్లాలో పనిచేస్తున్న రేషన్ దుకాణాల సంఖ్య, లబ్ధిదారులకు అందుతున్న సన్నబియ్యం పంపిణీ వివరాలు, నిల్వలు, సరఫరా పరిస్థితులపై కలెక్టర్ సమీక్షించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సమయానికి నాణ్యమైన రేషన్ సరుకులు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు .ఈ సందర్భంగా జిల్లాలో గ్యాస్ నిల్వల పరిస్థితిపై కూడా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో గ్యాస్ నిల్వలు తగినంతగా ఉన్నప్పటికీ, వినియోగదారులు కొరత ఏర్పడుతుందనే భయంతో ముందుగానే అధిక మొత్తంలో బుకింగ్ చేయడం వల్ల కొన్నిచోట్ల తాత్కాలిక సమస్యలు తలెత్తుతున్నాయని అధికారులు తెలిపారు.దీనిపై స్పందించిన కలెక్టర్ ప్రజల్లో సరైన అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో గ్యాస్ సరఫరాలో ఎలాంటి కొరత లేదని ప్రజలకు తెలియజేయాలని చెప్పారు. అలాగే గ్యాస్ సిలిండర్లను అక్రమంగా నిల్వ చేయడం, బ్లాక్ మార్కెట్‌లో విక్రయించడం వంటి చర్యలను కట్టడి చేయడానికి ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. గ్యాస్‌ను అక్రమంగా నిల్వ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, పౌరసరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, పౌరసరఫరాల మేనేజర్ త్రినాథ్ బాబు,ఇరేగేషన్ ఈ ఈ అర్జునరావు, ఇరేగేషన్ శాఖ ఏ ఈ లు, సంభంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షా కిట్ల పంపిణీ

భద్రాచలం, మార్చి 12,ప్రజాజ్యోతి :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలోని నన్నపనేని ఉన్నత పాఠశాలలో గురువారం పదో తరగతి విద్యార్థులకు పరీక్షా కిట్లను పంపిణీ చేశారు. నూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొని విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు ఎటువంటి భయాందోళనలు, ఒత్తిడులకు లోనుకాకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని సూచించారు. పట్టుదలతో లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేసి ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో మంచి స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.అలాగే నూప్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నూప్ అనిల్ తన సంపాదనలో కొంత భాగాన్ని సమాజ సేవకు వినియోగిస్తూ ఫౌండేషన్ ద్వారా రెండు తెలుగు రాష్ట్రాల్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే ప్రశంసించారు. ముఖ్యంగా పేద విద్యార్థులకు అవసరమైన సహాయ సహకారాలు అందించడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొరకంచి శ్రీనివాసరావు మాట్లాడుతూ నూప్ ఫౌండేషన్ చేస్తున్న సేవలను అభినందించారు. అనంతరం నూప్ అనిల్‌ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది బి.కృష్ణ, రేసు వెంకటేశ్వర్లు, ధనికొండ శ్రీనివాసరావు, వ్యాయామ ఉపాధ్యాయుడు రమణ, కొమరం శ్రీనివాస్, పటేల్, మంజులాదేవి, కాంగ్రెస్ నాయకులు బురగం శ్రీనివాస్, నక్క వెంకన్న, ఆదివాసి సీనియర్ నాయకులు ముర్రం వీరభద్రం, ఆదివాసి ఉద్యోగ సంక్షేమ పరిషత్ నాయకులు పూసం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

డ్రైన్ నిర్మాణంలో నిర్లక్ష్యం వద్దు

- అధికారులు ఇష్టానుసారంగా పనులు చేయడం సరి కాదు: ఎం.బి. నర్సారెడ్డి

భద్రాచలం, మార్చి 12,ప్రజాజ్యోతి :భద్రాచలం గ్రామపంచాయతీ నిధుల నుంచి రూ.16 లక్షలు వెచ్చించి రామాలయం పడమర మెట్ల సమీపంలో నిర్మిస్తున్న డ్రైన్ ను అధికారులు ఇష్టానుసారంగా, క్రమబద్ధత లేకుండా చేపట్టడం సరికాదని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.బి. నర్సారెడ్డి విమర్శించారు.గురువారం రామాలయ శాఖ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, రామాలయం సమీపంలో నిర్మిస్తున్న సైడ్ కాలువను అనేక మలుపులు, వంకరలతో నిర్మిస్తున్నారని అన్నారు. ఇలాంటి నిర్మాణంతో డ్రైన్ లో బురద చేరి మురుగునీరు రోడ్డుపైకి వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో వచ్చే భారీ వరదలను కూడా ఈ విధంగా నిర్మించిన కాలువ తట్టుకోలేదని పేర్కొన్నారు.ఈ డ్రైన్ నిర్మాణం వల్ల రామాలయం పడమర మెట్లు, విస్తా కాంప్లెక్స్ పరిసరాలు బురదమయం అయ్యే అవకాశం ఉందని ఆయన తెలిపారు. శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు ముందు ఇటువంటి పనులు చేపట్టడం వల్ల చిన్న వ్యాపారులకు నష్టం కలగడంతో పాటు కళ్యాణోత్సవాల ఏర్పాట్లకు ఆటంకం కలిగే అవకాశం ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేసి, మార్చి 18లోపు సైడ్ డ్రైన్ ను సక్రమంగా నిర్మించి బ్రహ్మోత్సవాలకు ఎలాంటి ఆటం కం కలగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రామాలయం పరిసరాల్లో జీవనోపాధి కోసం ఆధారపడే చిన్న వ్యాపారులకు నష్టం కలగకుండా అధికారులు దిద్దుబాటు చర్యలు చేపట్టాలని సూచించారు.లేకపోతే సిపిఐ (ఎం) ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళనలు చేపడతామని నర్సారెడ్డి హెచ్చరించారు.ఈ సమావేశంలో పట్టణ కమిటీ సభ్యులు దనకొండ రాఘవయ్య, శాఖ కార్యదర్శి ఆది కోసి రమణ తదితరులు పాల్గొన్నారు.

నేడు భద్రాచలంలో గోదావరి పుష్కరాలపై రాష్ట్రస్థాయి సమీక్ష

- హాజరు కానున్న మంత్రులు, ఉన్నతాధికారులు

భద్రాచలం, మార్చి 12,ప్రజాజ్యోతి :వచ్చే ఏడాది జరగనున్న గోదావరి నది పుష్కరాల ఏర్పాట్లపై రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఇప్పటికే పుష్కరాల నిర్వహణకు సంబంధించి మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసి పలు దఫాలుగా సమీక్షలు నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో గురువారం భద్రాచలంలో గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై రాష్ట్రస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు.ఈ సమావేశానికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాకటి శ్రీహరి తో పాటు జిల్లాకు చెందిన మంత్రులు, రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు హాజరుకానున్నారు. సమావేశానికి సంబంధించి అన్ని శాఖల అధికారులు సిద్ధంగా ఉండాలని ఇప్పటికే సూచనలు అందినట్లు సమాచారం.సమీక్ష సమావేశంలో తీసుకునే నిర్ణయాల ఆధారంగా భద్రాచలం సహా జిల్లాలోని గోదావరి నది పరివాహక ప్రాంతాల్లో చేపట్టాల్సిన పుష్కర అభివృద్ధి పనులకు తుదిరూపు వచ్చే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన భద్రాచలం పుణ్యక్షేత్రానికి పుష్కరాల సమయంలో లక్షలాదిమంది భక్తులు వచ్చే అవకాశముండటంతో ఏర్పాట్లు ఆ స్థాయిలో ఉండేలా అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.ఇప్పటికే భద్రాచలం దేవస్థానం సుమారు రూ.40 కోట్లతో పలు అభివృద్ధి పనుల ప్రతిపాదనలు సిద్ధం చేసింది. రోడ్లు మరియు భవనాల శాఖ (ఆర్ అండ్ బి) భద్రాచలం పట్టణంలో రహదారుల విస్తరణతో పాటు భద్రాచలం నుంచి వాజేడు వరకు నూతన రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించినట్లు తెలుస్తోంది. అలాగే నీటిపారుదల శాఖ అధికారులు పుష్కరాల సమయంలో చేపట్టాల్సిన ముందస్తు చర్యలపై సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసినట్లు సమాచారం.

విద్యాదివిటి బొగ్గారపు రామయ్య మృతి

ఇల్లందు, మార్చి 12, ప్రజాజ్యోతి: ఇల్లందు పట్టణంలో శారదా విద్యానికేతన్, మెరిట్ జూనియర్ కళాశాల వ్యవస్థాపకుడు, విద్యాదివిటి బొగ్గార పు రామయ్య (81) అనారోగ్యంతో గురువారం తెల్లవారుజామున ఖ మ్మంలోని ఓ వైద్యశాలలో మృతి చెం దారు. 1984లో శారదా విద్యానికేతన్, 1997 లో మెరిట్ జూనియర్ కళాశాలను స్థాపించి ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి వారిని ప్రతిభావంతులుగా తీర్చిదిగారు. స్నేహ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసి ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలిచేందుకు కృషి చేశారు. బోగ్గారపు రామయ్య మృతదేహాన్ని ఇల్లందు ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు, వివిధ రాజకీయ పార్టీల నేతలు, పూర్వ విద్యార్థులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు, వివిధ రాజకీయ పార్టీల నేతలు ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

జిల్లాకు అరకొరగా రంజాన్ గిఫ్ట్ ప్యాక్ లు

- జిల్లా ముస్లిం జనాభా 63439
- మంజూరైన గిఫ్ట్ ప్యాక్ లు 4000 మాత్రమే
- ముస్లింల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడాలి
- మైనారిటీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎండి యాకూబ్ పాషా

కొత్తగూడెం కలెక్టరేట్, మార్చ్12, ప్రజా జ్యోతి రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రప్రభుత్వం జిల్లాకు అరకొరగా గిఫ్ట్ ప్యాకెట్ లు ముంజూరు చేయటం జరిగిందని మైనారిటి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ , యాకూబ్ పాషా అన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఐదు నియోజకవర్గాలలో 63,439 ముస్లీం జనాభా ఉండగా కేవలం 4000 వేల మందికి మాత్రమే గిఫ్ట్ ప్యాకెట్ లు మంజురయ్యాయని, ఇందులో కొత్తగూడెం నియోజకవర్గంలో ముస్లీం జనాభా 28,679 మంది ఉండగా కేవలం 1,250 , ఇల్లందులో 11, 022 మంది ఉండగా 750, భద్రాచలంలో 3807 మంది ఉండగా కేవలం 500 , పినపాకలో 12,152 మంది ఉండగా 750, అశ్వారావుపేటలో 7,779 మంది ఉండగా 750, గిఫ్ట్ ప్యాక్ లు మంజూరవ్వడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా 149 మసీదులు ఉండగా అందులో 16 మసీదులకు ఒక్కో మసీదు రూ.లక్ష చొప్పున, రూ.16 లక్షలు మాత్రమే ఇఫ్తార్ దావత్ లకు నిధులు మంజూరు చేయటం జరిగిందని మిగతా మసీదు పరిధిలో గల పేద ముస్లింలను గాలికి వదిలేసారని ఆవేదన వ్యక్తం చేశారు, రాష్ట్ర ముస్లీం మైనారిటీల పక్షాన ఉంటామని ప్రభుత్వం ప్రకటనలకే పరిమితం చేస్తుందే తప్ప ఆచరణలో మాత్రం అమలు చేయటం లేదని. ఇందుకు ఈ గణాంకాలే నిదర్శనమన్నారు. ప్రభుత్వ వైఖరి ముస్లింల మద్య చిచ్చు పెట్టేలా ఉందని, తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంపై దృష్టి సారించి భవిష్యత్ లో ఇటువంటి సంఘటనలు పునారావృతం కాకుండా చూడాలని యాకూబ్ పాషా కోరారు.

గిరిజన యువ క్రీడాకారులకు రెజ్లింగ్ కిట్ల పంపిణీ

భద్రాచలం, మార్చి 12,ప్రజాజ్యోతి :గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువు పూర్తి చేసుకున్న ఆలెం వెంకటప్రసాద్, కురుస నవీన్ వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరుస్తూ ముఖ్యంగా రెజ్లింగ్‌లో రాణించడం ఆనందదాయకమని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు.గురువారం ఐటిడిఏ కార్యాలయంలోని తన చాంబర్లో ఈనెల 25 నుంచి వచ్చే నెల 4వ తేదీ వరకు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుర్గుజా జిల్లా గాంధీ స్టేడియంలో జరగనున్న ఆల్ ఇండియా ట్రైబల్ ఖేలో ఇండియా రెజ్లింగ్ పోటీలలో పాల్గొనేందుకు సిద్ధమవుతున్న క్రీడాకారులు ఆలెం వెంకటప్రసాద్, కురుస నవీన్‌లకు ఐటిడిఏ తరపున రెజ్లింగ్‌కు సంబంధించిన క్రీడా కిట్లను అందజేశారు.ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ రెజ్లింగ్ వంటి సంప్రదాయ క్రీడలను ప్రోత్సహించడానికి యువకులు ముందుకు రావాలని సూచించారు. ఖేలో ఇండియా పోటీలలో పాల్గొంటున్న క్రీడాకారులు మెరుగైన ప్రతిభ కనబరచి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో త్వరలోనే రెజ్లింగ్ క్రీడను ప్రవేశపెట్టే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. క్రీడా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు రెజ్లింగ్‌లో ఉన్న నైపుణ్యాలను నేర్పించి వారిని జాతీయ స్థాయికి తీసుకెళ్లాలని క్రీడా అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో క్రీడల అధికారి గోపాలరావు, ఏఎస్ఓ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కస్తూరిబా గాంధీ పాఠశాలలో వైద్య శిబిరం

టేకులపల్లి,మార్చి12,ప్రజాజ్యోతి: టేకులపల్లి మండలం లోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో వైద్యాధికారి డాక్టర్ కంచర్ల వెంకటేష్ ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించి,విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన విద్యార్థినులకు చికిత్స అందించారు. ముఖ్యంగా రక్తహీనతతో బాధపడుతున్న పిల్లల్ని గుర్తించి చికిత్స సూచనలు సలహాలు ఇచ్చారు.పరీక్షల సమయంలో పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు కొన్ని జాగ్రత్తలు వైద్యాధికారి సూచించడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ పిల్లలు ప్రతిరోజూ కనీసం 7–8 గంటలు చక్కని నిద్రపోవాలని ,పాలు, గుడ్లు, పండ్లు, కూరగాయలు వంటి పౌష్టికాహారం తీసుకోవాలని, రోజంతా తగినంత నీరు తాగాలని,ఎక్కువసేపు చదివేటప్పుడు మధ్య మధ్యలో కొద్దిసేపు విశ్రాంతి తీసుకోవాలని అని అన్నారు. పరీక్షల గురించి ఎక్కువగా ఆందోళన పడకుండా ధైర్యంగా ఉండాలని ఆయన సూచించారు.పిల్లలకు జ్వరం, తల నొప్పి ఇతర ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే వైద్య సిబ్బంది.వైద్య అధికారిని సంప్రదించాలని ఆయన తెలిపారు.పిల్లలు ఆరోగ్యంగా ఉంటేనే పరీక్షలను మంచిగా వ్రాసి అత్యుత్తమ ఫలితాలను సాధించగలరని అని అన్నారు.పరీక్షల సమయంలో కాని జీవితంలో మరే సమయంలోనైనా మానసిక ఒత్తిడిని తట్టుకోవడానికి దాని నుండి బయటపడటానికి కావలసిన సూచనలు సలహాలు పొందడానికి 24 గంటలు పని చేసే టెలీ మానస్ టోల్ ఫ్రీ నెంబర్ 14416 కి ఫోన్ చేసినట్లయితే చక్కటి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని దానిని ఉపయోగించుకోవాలని విద్యార్థులను కోరారు. అందరికీ ఎంతో ఉపయోగపడే ఈ హెల్ప్ లైన్ టెలి మానస్ నెంబర్ పై విద్యార్థులందరికీ ఉపాధ్యాయ సిబ్బంది అవగాహన కల్పించాలని కోరారు.అనంతరం వంటశాలను, స్టోర్ రూమ్ ని పరిశీలించి పిల్లలకు నాణ్యమైన భోజనం అందించడంతోపాటు సుచీ శుభ్రత పాటించడంలో రాజీ పడొద్దని వంట వారిని కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, ఆరోగ్య విస్తరణాధికారి దేవా,కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సంతు, ఆరోగ్య సిబ్బంది సులోచన, చంద్రకళ, ఆశా కార్యకర్తలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అక్రమ మైనింగ్ ను అరికట్టాలి

- **బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పోనిశెట్టి వెంకటేశ్వర్లు**

కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి12, ప్రజా జ్యోతిభద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలాలలో జరుగుతున్న అక్రమ మైనింగ్ ను వెంటనే అరికట్టి, ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇసుక, మట్టి ర్యాంపులను ప్రారంభించాలని కోరుతూ గురువారం బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పోనిశెట్టి వెంకటేశ్వర్లు కలెక్టర్ కు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకొత్తగూడెం, పాల్వంచ మండలాలలో గత మూడు నుండి నాలుగు సంవత్సరాలుగా ఇసుక, మట్టి ,కంకర మైనింగ్ కార్యకలాపాలు అక్రమంగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం ఈ ప్రాంతాల్లో ప్రభుత్వ అనుమతితో నడుస్తున్న ఇసుక ర్యాంపులు, గ్రావెల్ లేదా మట్టి క్వారీలు, కంకర క్వారీలు , క్రషర్ మిల్లులు ఏవీ లేవని , అయితే, ఈ ప్రాంతంలో జరుగుతున్న ప్రభుత్వ, ప్రైవేటు నిర్మాణ పనులన్నింటికీ అవసరమైన ఇసుక, మట్టి, కంకర అన్నీ అక్రమ మార్గాల ద్వారానే సరఫరా అవుతున్నాయని అన్నారు, గతంలో ప్రభుత్వం అధికారికంగా ఇసుక ర్యాంపులను నిర్వహించేదని, అలాగే గ్రావెల్, మట్టి , కంకర కోసం ప్రభుత్వ అనుమతులతో క్వారీలు , క్రషర్ మిల్లులు నడిచేవని తెలిపారు. ఆ సమయంలో ప్రజలకు తక్కువ ధరలో నిర్మాణ సామగ్రి అందుబాటులో ఉండడమే కాకుండా ప్రభుత్వానికి కోట్ల రూపాయల ఆదాయం కూడా సమకూరేదన్నారు, కానీ గత మూడు నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వ అనుమతులు లేకుండా కొందరు వ్యక్తులు అక్రమంగా ఇసుక ర్యాంపులు నిర్వహిస్తూ, చిన్నపాటి గుట్టలను తవ్వి గ్రావెల్ ,మట్టి తరలిస్తూ కోట్ల రూపాయలు సంపాదిస్తూ ప్రభుత్వానికి గండి కొడుతున్నారని ఆరోపించారు. ప్రస్తుతం కిన్నెరసాని మొర్రేడు వాగుల్లో జేసీబీ యంత్రాలతో ఇష్టానుసారంగా ఇసుకను పట్టపగలే కాకుండా రాత్రి వేళల్లో కూడా తవ్వుతున్నారని , అదేవిధంగా పాల్వంచ మండలం తోగ్గూడెం గ్రామంలో అనుమతులు లేకుండా రాత్రింబగళ్లు దాదాపు పది క్వారీలు నడుస్తున్నాయని తెలిపారు ,ప్రతిరోజూ కోట్ల రూపాయల విలువైన కంకర తరలిపోతున్నప్పటికీ, స్థానిక మరియు జిల్లా స్థాయి అధికారులు పట్టించుకోకపోవడం విచారకరమని అన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించికొత్తగూడెం, పాల్వంచ మండలాలలో జరుగుతున్న అక్రమ మైనింగ్ పై సమగ్ర విచారణ చేపట్టాలని, అక్రమంగా ఇసుక, మట్టి, కంకర తవ్వకాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, కిన్నెరసాని , మొర్రేడు వాగుల్లో జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని, ప్రభుత్వ ఆదాయం పెరిగే విధంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో అధికారికంగా ఇసుక మట్టి ర్యాంపులను తిరిగి ప్రారంభించే విధంగా చూడాలని, కంకర క్వారీలు క్రషర్ మిల్లులు ప్రభుత్వ పూర్తి అనుమతులతో, చట్టబద్ధంగా నడిచే విధంగా చర్యలు తీసుకోవాలనీ, ప్రజలకు తక్కువ ధరలో నిర్మాణ సామగ్రి అందుబాటులో ఉండేలా , ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు , ఈ విషయంపై కలెక్టర్కు వినతి పత్రం అందజేసిన వారిలో పోనిశెట్టితోపాటు బీజేపీ పట్టణ అధ్యక్షులు రాపాక రమేష్,శాంపూరి నాగేంద్ర బాబు,భట్టు నరేష్,కోటేశ్వ రావు,సంకినేని రుద్ర,కొత్తపల్లి విజయ్,కంబాల సురేష్ లు పాల్గొన్నారు.

పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ శిబిరం

పినపాక,మార్చి 12(ప్రజాజ్యోతి):పినపాక మండలంలోని టీ కొత్తగూడెం గ్రామంలో గురువారం పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ క్యాంప్, నత్తల మందు పంపిణీతో పాటు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. పినపాక పశు వైద్యాధికారి డాక్టర్ ఉజ్వల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో పశువులను పరీక్షించి అవసరమైన మందులు అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ ఉజ్వల మాట్లాడుతూ పశువుల్లో గర్భకోశ సంబంధిత వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు. పశువులకు నత్తల నివారణ మందులు ఇవ్వడంతో పాటు ఆరోగ్య పరీక్షలు చేసి రైతులకు పశుసంరక్షణపై అవగాహన కల్పించారు. రైతులు పశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో టి కొత్తగూడెం సర్పంచ్ సుమలత, ఉప సర్పంచ్ రావిల్ల నరసమ్మ, సెక్రటరీ బాదావత్ నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

యువత మత్తుకు దూరంగా ఉండాలి

- **హైదరాబాద్ డ్రగ్స్ ఎస్ఐ**

ఆళ్ళపల్లి.మార్చి12.ప్రజా జ్యోతిఆళ్ళపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హైదరాబాద్ డ్రగ్స్ ఎస్సై జి. రమేష్ యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా సుఖశాంతులతో గడపాలని కోరారు. చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని సూచించారు. స్థానిక ఎస్సై ఎం. సోమేశ్వర్: గంజాయి అమ్మే వారిపై కఠిన చర్యలు ఉంటాయని, వాడే వారి వివరాలు గోప్యంగా ఉంచి కౌన్సిలింగ్ ఇప్పిస్తామని తెలిపారు. విద్యాశాఖ అధికారి శాంతారావు, కార్యదర్శి శిరీష, ఎక్సైజ్ సిబ్బంది. స్థానిక నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

భద్రాచలం వెళ్లకుండానే సీతారాముల తలంబ్రాలు

- **రూ.151 చెల్లిస్తే ఇంటికే డెలివరీ**
- **భక్తులకు టీజీఎస్ఆర్టీసీ ప్రత్యేక సేవ**

భద్రాచలం, మార్చి 12,ప్రజాజ్యోతి :శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో జరిగే సీతారాముల కల్యాణోత్సవానికి సంబంధించిన పవిత్ర తలంబ్రాలను భక్తులకు ఇంటికే చేరవేసేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) మరోసారి ప్రత్యేక సేవను ప్రారంభించింది. భద్రాచలం రాలేని భక్తులు కూడా ఈ సేవ ద్వారా తలంబ్రాలను పొందే అవకాశం కల్పించారు.ప్రతి సంవత్సరం శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో జరిగే సీతారాముల కల్యాణాన్ని తిలకించేందుకు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా లక్షలాది మంది భక్తులు తరలివస్తుంటారు. అయితే వివిధ కారణాల వల్ల భద్రాచలం చేరుకోలేని భక్తుల కోసం టీజీఎస్ఆర్టీసీ, దేవాదాయ శాఖ సహకారంతో ఈ సేవను అందిస్తోంది.భక్తులు www.tgartclogistics.co.in వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా తలంబ్రాలను బుక్ చేసుకోవచ్చు. అలాగే టీజీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ కేంద్రాల్లో పేరు, చిరునామా, ఫోన్ నంబర్ నమోదు చేసి ఆఫ్‌లైన్‌లో కూడా బుకింగ్ చేసుకునే సౌకర్యం ఉంది. తలంబ్రాల ప్యాకెట్ కోసం రూ.151 చెల్లించాల్సి ఉంటుంది. ముందుగా బుక్ చేసుకున్న భక్తులకు శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణోత్సవం పూర్తైన అనంతరం తలంబ్రాల ప్యాకెట్లను టీజీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ ద్వారా వారి ఇళ్లకు హోం డెలివరీ చేయనున్నారు. భద్రాద్రి భద్రాచలంలో మార్చి 27న అంగరంగ వైభవంగా జరిగే శ్రీరామనవమి వేడుకలకు హాజరు కాలేని భక్తులు ఈ సేవను వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని టీజీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ కౌంటర్లలో తలంబ్రాల బుకింగ్ అందుబాటులో ఉందని తెలిపారు. మరిన్ని వివరాల కోసం టీజీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-23450033, 040-69440069లను సంప్రదించవచ్చని వెల్లడించారు.అదనంగా, భక్తులు ముందస్తుగా బుకింగ్ చేసుకుంటే తలంబ్రాల ప్యాకెట్‌తో పాటు స్వామివారి ప్రసాదం కూడా అందేలా దేవస్థానం ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. ఈ సేవకు ప్రతి ఏడాది భక్తుల నుంచి మంచి స్పందన లభిస్తోందని అధికారులు తెలిపారు.

శ్రీరామనవమికి భద్రాచలానికి 248 అదనపు బస్సులు

- ఏపీ బస్సులకు ప్రత్యేక బస్టాండ్ – ఆర్టీసీ అధికారుల నిర్ణయం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి , మార్చి 12,ప్రజాజ్యోతి ఈ నెల 27న జరగనున్న శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భద్రాచలానికి అదనంగా 248 బస్సు సర్వీసులను నడపాలని ఇరు రాష్ట్రాల ఆర్టీసీ అధికారులు నిర్ణయించారు.భద్రాచలంలోని ఐటీడీఏ కార్యాలయంలో గురువారం శ్రీరామనవమి సందర్భంగా ఆర్టీసీ తరపున చేపట్టాల్సిన ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కరీంనగర్ జోన్ ఈడీ సాల్మన్ మాట్లాడుతూ గత ఏడాది అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. తెలంగాణలో మహాలక్ష్మి పథకం, ఆంధ్రప్రదేశ్‌లో స్త్రీశక్తి పథకం అమల్లో ఉన్న నేపథ్యంలో పెద్ద సంఖ్యలో భక్తులు కల్యాణోత్సవాన్ని వీక్షించేందుకు వచ్చే అవకాశముందని చెప్పారు.భక్తులకు రవాణా విషయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా రెండు రాష్ట్రాల నుంచి బస్సులను పెంచాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఖమ్మం రీజియన్‌లోని వివిధ డిపోల నుంచి ప్రస్తుతం నడుస్తున్న 113 బస్సులతో పాటు అదనంగా 121 బస్సులను నడపనున్నారు. అలాగే ఏపీఎస్‌ఆర్టీసీ పరిధిలో విజయవాడ, తిరువూరు, జంగారెడ్డిగూడెం, తాడేపల్లిగూడెం, కాకినాడ, విశాఖపట్నం, రాజమండ్రి డిపోల నుంచి ప్రస్తుతం నడుస్తున్న 45 బస్సులతో పాటు అదనంగా 127 బస్సులను నడపనున్నట్లు తెలిపారు. మొత్తం 172 బస్సులు భద్రాచలం వైపు నడుస్తాయని చెప్పారు. ఖమ్మం నుంచి హైదరాబాద్‌కు ప్రతి పది నిమిషాలకు ఒక బస్సు చొప్పున నడపనున్నట్లు పేర్కొన్నారు. భద్రాచలం నుంచి విజయవాడ, రాజమండ్రి, గుంటూరు, ఏలూరు, కాకినాడ, అమలాపురం వైపు వెళ్లే ఏపీ బస్సులు జూనియర్ కాలేజీ గ్రౌండ్ నుంచి బయలుదేరేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగా భద్రాచలం బస్టాండ్ నుంచి ఆలయ ఆర్చి వరకు రెండు ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఖమ్మం ఆర్ఎం సరిరాం, డిప్యూటీ ఆర్ఎం మల్లయ్యతో పాటు ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన వివిధ డిపోల ఆర్ఎంలు, డీఎంలు పాల్గొన్నారు.

కోయగూడెం ఓ.సి. ను సందర్శించిన సింగరేణి డైరెక్టర్స్

టేకులపల్లి,మార్చి 12,ప్రజాజ్యోతి: సింగరేణి సంస్థకు చెందిన కార్పొరేట్ ఉన్నతాధికారులు డైరెక్టర్ (ఆపరేషన్స్)ఎల్.వి. సూర్యనారాయణ , జి.యం (సి.పి.పి) ఏ. మనోహర్ , జి.యం (క్వాలిటీ) ఏ. రవి కుమార్ గురువారం కోయగూడెం ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా వారు కే.ఓ.సి. వ్యూ పాయింట్ నుంచి పని స్థలాలను సందర్శించి అక్కడ జరుగుచున్న పనులను పరిశీలించారు. ప్రాజెక్టులో జరుగుతున్న రోజు వారి బొగ్గు ఉత్పత్తి,రవాణా,ఓబి బ్లాస్టింగ్,లోడింగ్ పనులను,భద్రతా చర్యలు,యంత్రాల పనితీరు తదితర అంశాలపై అధికారులు సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. పనులను నాణ్యతతో పాటు భద్రతా ప్రమాణాలను పాటిస్తూ ముందుకు తీసుకెళ్లాలని అలాగే జి.యంవి.కృష్ణయ్య కి తెలియజేశారు.బొగ్గు నాణ్యత సామర్థ్యం పెంచే జి.13 బొగ్గు ఉత్పతి ఐయే లాగా చూడాలని అలాగే ఉపరితల గనుల్లో ఉద్యోగులకు రక్షణ పరమైన జాగ్రత్తలు రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి తీయాలని అన్నారు.తరువాత డైరెక్టర్ (ఆపరేషన్స్) శ్రీ ఎల్.వి. సూర్యనారాయణ మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి, రవాణా రోజు వారి లక్ష్యాలను అధికమించాలని, బొగ్గు ఉత్పత్తి, రవాణాకు ఎటువంటి ఆటంకములు కలుగకుండా ముందస్తు జాగ్రతలు తీసుకోవాలని, ఉద్యోగులకు రక్షణ పరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా రక్షణతో కూడిన ఉత్పత్తి తీయాలని,సంస్థ నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పి.ఓ కే.ఓ.సి. గోవింద రావు, కే.ఓ.సి మేనేజర్, శ్రీనివాస రావు, క్వాలిటీ మేనేజర్ రామదాస్, సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి, ఇతర అధికారులు, ఉద్యుగులు పాల్గొన్నారు.

టేకులపల్లిలో బిఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

టేకులపల్లి,మార్చి 12,ప్రజాజ్యోతి: టేకులపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, టేకులపల్లి మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త కష్టపడాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ చేసిన అభివృద్ధిని గడప గడపకూ తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు భూక్యా దళ్ సింగ్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి బోడ బాలు నాయక్, మాజీ ఎంపీటీసీలు జాలాది అప్పారావు, భూక్యా బాలకృష్ణ, ఉద్యమకారులు తేజావత్ రవి, కుమ్మరి కిరణ్, లాలు నాయక్, మహిళా మండల అధ్యక్షురాలు ఆమెదరేణుక, ఉపాధ్యక్షులు చీమల సత్యనారాయణ, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

గోనెల కుటుంబానికి దిండిగాల పరామర్శ

టేకులపల్లి,మార్చి12,ప్రజాజ్యోతి : మండలం ప్రేగళ్లపాడు పంచాయతీ తెలగూరులో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ గోనెల విజయలక్ష్మి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యుడు, ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షుడు దిండిగాల రాజేందర్ గురువారం పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన గోనెల కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.విజయలక్ష్మి జడ్పీ చైర్మన్ గా ఖమ్మం జిల్లాలో చేసిన సేవలను ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు భూక్య దల్ సింగ్ నాయక్,మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్, ఉపాధ్యక్షుడు చీమల సత్యనారాయణ,ఇల్లెందు టౌన్ వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ నబీ, కుమ్మరి కిరణ్, మూలగుండ్ల ఉపేందర్ రావు, మునగంటి శివ, కె.శ్యామ్, వాసు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల నిర్మూలనపై అవగాహన సదస్సులు

- దమ్మపేట మండలంలో పోలీసుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు

దమ్మపేట, మార్చి 12: ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా దమ్మపేట పోలీసుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఈగిల్ టీం సహకారంతో మత్తు పదార్థాల వాడకం, రవాణా నిషేధంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దమ్మపేట మండలంలోని దమ్మపేట గ్రామపంచాయతీ పరిధిలోని హైస్కూల్, పట్వారిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయం, మందలపల్లి హైస్కూల్, ముష్టిబండ హైస్కూల్‌లలో ప్రత్యేక అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాల్లో గంజాయి వంటి నిషేధిత మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే అనర్థాలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులు, ప్రజలకు అధికారులు వివరించారు. దమ్మపేట హైస్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, దమ్మపేట తహశీల్దార్ రామ్ నరేష్, పీహెచ్‌సీ వైద్యుడు డాక్టర్ మణిదీప్, సీడీపీవో హేమ సత్య, దమ్మపేట వైస్ సర్పంచ్ బాలాజీ, దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి,పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్రీడలను ప్రోత్సహించేందుకు స్పోర్ట్స్ కిట్లు కూడా పంపిణీ చేశారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడలు, విద్యలో ముందుకు సాగాలని అధికారులు సూచించారు. దమ్మపేట మండల ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ఎవరైనా గంజాయి వంటి నిషేధిత మత్తు పదార్థాల వాడకం లేదా రవాణా చేస్తున్నట్లు తెలిసిన పక్షంలో వెంటనే 1908 నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పేర్కొన్నారు.

వ్యర్థాలను రోడ్డుపై పారేయొద్దు – సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి

ములకలపల్లి,మార్చి 12, ప్రజాజ్యోతి: మండలంలోని మూకమామిడి గ్రామ పంచాయతీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గురువారం గ్రామంలోని దుకాణదారులతో స్థానిక సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి మాట్లాడుతూ దుకాణాల వ్యర్థాలను రోడ్డుపై పారేయకుండా సంచుల్లో సేకరించి డంపింగ్ యార్డ్‌లో వేయాలని లేదా పంచాయతీ ట్రాక్టర్‌లో వేయాలని సూచించారు. నీటి ద్వారా వ్యాపించే టైఫాయిడ్, కలరా వంటి వ్యాధులను నివారించేందుకు ట్యాంకుల్లో క్లోరినేషన్ చేపడుతున్నామని తెలిపారు. అలాగే పనికిరాని ఓపెన్ బోరు బావులను మూసివేయాలని, నీటి ట్యాంకుల పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కేసుపాక శ్రీనివాసరావు, సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలనే ఈగల్ లక్ష్యం

- చేర వేసేవారు....అమ్మే వారు... సేవించే వారిపై ప్రత్యేకంగా నిఘా
- తెలంగాణ ను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా నిలి పేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది .... బుచ్చయ్య....ఈగల్ ఫోర్స్ డిఎస్పి
- మన దేశంలో యువత ఎక్కువ అందుకే వారిని లక్ష్యంగా చేసుకుంటు న్నారు... యాయాతి రాజు సబ్ ఇన్స్పెక్టర్

అశ్వారావుపేట, మార్చి 12, ప్రజా జ్యోతి : తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా నిలబడమే ప్రభుత్వ లక్ష్యమని అందుకు అనుగుణంగా మాదిగ ద్రవ్యాలను నిర్మూలించేందుకు ఈగల్ అనే ప్రత్యేక టీం పని చేస్తుందని ఈగల్ ఫోర్స్ డిఎస్పి బుచ్చియ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ఈగల్ ఫోర్స్ ఆధ్వర్యంలో యువత విద్యార్థులు ప్రజలకు డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం స్థానిక సత్య సాయి బాబా కళ్యాణ మండపంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డీఎస్పీ బుచ్చియ్య మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో 5వ కార్యక్రమంగా పిల్లల భద్రత డ్రగ్స్ కు అడ్డుకట్ట అనే నినాదాన్ని తీసుకొని మాదక ద్రవ్యాలను ఉపయోగించడం వలన కలిగే దుష్ప్రభావాలు, జీవితాలను ఎలా నాశనం చేసుకుంటారు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి వివరిస్తున్నామన్నారు. మాదిగ ద్రవ్యాలకు అలవాటు పడిన వ్యక్తి జీవితాన్ని నాశనం చేసుకోవడంతో పాటు కుటుంబాన్ని స్నేహితులను కూడా కోల్పోతాడన్నారు. డ్రగ్స్ సేవించడం వల్ల విచక్షణ కోల్పోయి అనాలోచిత నిర్ణయాలు తీసుకొని నేరాలుకు పాల్పడతారన్నారు.

> యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దు.. యాయాతి రాజు సబ్ ఇన్స్పెక్టర్

మనదేశంలో యువత ఎక్కువగా ఉన్నారని అందుకే వారిని లక్ష్యంగా చేసుకొని డ్రగ్స్ కు బానిసలు చేస్తున్నారని, అశ్వారావుపేట సబ్ ఇన్స్పెక్టర్ యాయాతి రాజు అన్నారు. మా దగ్గర ద్రవ్యాలు సమాజంలో మహమ్మారిలా మారి యువతను విద్యార్థులను నాశనం చేస్తున్నాయన్నారు యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా తల్లితండ్రులు కూడా వారి పరిధిలో పర్యవేక్షించి జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తూ మాదకద్రవ్యాల నిర్మూలకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. అనంతరం యువతే దేశ భవిష్యత్తు డ్రగ్స్ కు నో చెప్పండి ఆరోగ్యంగా జీవించండి అంటూ నినాదాలు చేస్తూ పట్టణం లోని ప్రధాన వీధులలో ర్యాలీ నిర్వహించి, పోలీస్ స్టేషన్ కూడలి వద్ద మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, ప్రజలు, విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లిలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

- పరస వెంకట్ ఆధ్వర్యంలో ఏర్పాటు – ముఖ్య అతిథిగా అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ హాజరు

అన్నపురెడ్డిపల్లి, మార్చి 11 ప్రజా జ్యోతి: అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని మసీదులో ముస్లిం సోదరుల కోసం ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకుడు పరస వెంకట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఎమ్మెల్యే జారే ఆదినారాయణను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే స్వయంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు భోజనాన్ని వడ్డించి సౌహార్దాన్ని చాటారు. మత సామరస్యాన్ని పెంపొందించే కార్యక్రమాలు సమాజానికి ఎంతో అవసరమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పరస వెంకట్, వేముల రమణ, వేముల నరేష్, అన్నపురెడ్డిపల్లి మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

ఆడబిడ్డ పెళ్లికి సర్పంచ్ సురేష్ కానుక

- గ్రామంలో ఆడపిల్ల పెళ్లికి మేనమామ కట్నంగా రూ.5,016 అందజేత

టేకులపల్లి,మార్చి12, ప్రజాజ్యోతి: టేకులపల్లి మండలం మొక్కం పాడు సర్పంచ్ బానోత్ సురేష్ పంచాయతీ ఎన్నికల సమయంలో తాను ఇచ్చిన మాట ప్రకారం.. కీలక హామీ అయిన ఆడబిడ్డ పెళ్లి కానుకను శుక్రవారం అందించారు. గ్రామానికి చెందిన దారావత్ లక్ష్మణ్ –అరుణ గార్ల కూతురు నందిని (రేవతి)వివాహం గురువారం జరిగింది. తను అందుబాటులో లేకపోవడం తో వార్డ్ మెంబెర్స్ యువకులు పెళ్లికి హాజరై కానుకగా రూ.5,016 నగదు అందించారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సురేష్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో మొక్కంపాడు పంచాయతీ అకాల మరణం చెందిన మాలోత్ హాన్సీ, బీజ్జా అంజయ్యలకు కూడా ఎన్నికల హామీలో భాగంగా చరో 10,000 ఇవ్వడం జరిగింది అని గ్రామస్తులకు ఇచ్చిన ప్రతీ హామీ నెరవేరుస్తానని,వారికి అందుబాటులో ఉంటూ హామీ ఇవ్వని పనులు కూడా చేస్తానని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబెర్స్, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

దమ్మపేటలో నిశ్చితార్థ వేడుకకు హాజరైన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

దమ్మపేట, మార్చి 12(ప్రజాజ్యోతి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల కేంద్రంలోని శ్రీ వినాయక ఫంక్షన్ హాల్‌లో గురువారం నిర్వహించిన నిశ్చితార్థ వేడుకకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్, మంత్రి గారి ఆత్మీయ మిత్రులు కేదాసి సత్యనారాయణ (కేవీ) – రాధా దంపతుల కుమార్తె మౌని అక్షిత, నవీన్‌ల నిశ్చితార్థ వేడుకలో మంత్రి పాల్గొని కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి వైవాహిక జీవితం ఆనందంగా, సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలపాటి రామచంద్రప్రసాద్, పైడి వెంకటేశ్వరరావు, కొయ్యల అచ్యుతరావు, దొడ్డాకుల రాజేశ్వరరావు, కాసాని నాగప్రసాద్, మంగేశ్వరరావు, పైడి సాయి కుమార్, నల్లగుల్ల సత్యనారాయణ, సోయం ప్రసాద్, దొడ్డా ప్రసాద్, పానుగంటి రాంబాబు తదితర కాంగ్రెస్ నాయకులు, మంత్రి అభిమానులు, కార్యకర్తలు, పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చవిటిగూడెం గ్రామంలో టిబి నిర్ధారణ ప్రత్యేక వైద్య శిబిరం

ములకలపల్లి, మార్చి 12, ప్రజాజ్యోతి: మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా టిబి అధికారి ఆదేశాల మేరకు మండలంలోని చవిటిగూడెం గ్రామంలో గురువారం టిబి నిర్ధారణ కోసం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో చవిటిగూడెం మరియు పరిసర గ్రామాల నుండి సుమారు 50 మంది పాల్గొన్నారు. ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ సాయి కళ్యాణ్ వారికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్సా సూచనలు అందించారు. ఊపిరితిత్తుల సమస్యలు, చెమటతో కూడిన దగ్గు, ఆయాసంతో కూడిన దగ్గు వంటి లక్షణాలు ఉన్న వారికి ఛెస్ట్ ఎక్స్‌రేలు నిర్వహించి, తెమడ నమూనాలను సేకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాయి కళ్యాణ్ టిబి వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, అలాగే మందులను క్రమం తప్పకుండా తీసుకోవాల్సిన అవసరం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శ్రీకృష్ణ, ఏఎన్ఎంలు ఈశ్వరమ్మ, అపర్ణ, ఎక్స్‌రే టెక్నీషియన్లు మరియు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

- -డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన ర్యాలీ.. విద్యార్థులతో ప్రతిజ్ఞ
- -ఈగల్ ఫోర్స్ డీఎస్పీ పుష్పన్ కుమార్, మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి

పినపాక,మార్చి 12(ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా పినపాక మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై సురేష్ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈగల్ ఫోర్స్ డీఎస్పీ పుష్పన్ కుమార్, మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి హాజరయ్యారు.ముందుగా బ య్యారం క్రాస్ రోడ్డునుంచి జివిఆర్ ఫంక్షన్ హాల్ వరకు బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శ్రీవిద్య, రాధిక, ఎక్సలెంట్ పాఠశాలల విద్యార్థులతో కలిసి డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం జివిఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో అధికారులు మాట్లాడుతూ మత్తు పదార్థాలు, మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు, యువకులు చెడు అలవాట్లకు లోనై తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలనకు రాష్ట్ర ముఖ్యమంత్రి సంకల్పంతో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, యువకులతో కలిసి డ్రగ్స్‌కు దూరంగా ఉండేలా ప్రతిజ్ఞ చేయించారు. అలాగే పాల్గొన్న విద్యార్థులకు వాలీబాల్, క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1908కు తెలియజేయాలని, సమాచారం గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ గోపాలకృష్ణ, స్పెషల్ ఆఫీసర్ తాతారావు, సీఐ వెంకటేశ్వరరావు, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఎంఈఓ కొమరం నాగయ్య, స్థానిక ఉపసర్పంచ్ గంగిరెడ్డి సందీప్ రెడ్డి, భూపాలపట్నం ఉపసర్పంచ్ శిరీష, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఉడుముల లక్ష్మారెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

రామయ్య కళ్యాణానికి పోచంపల్లి చేనేత పట్టువస్త్రాల తయారీ ప్రారంభం

- పనులను ప్రారంభించిన దేవస్థానం ఈవో కే. దామోదర్ రావు

భద్రాచలం, మార్చి 12,ప్రజాజ్యోతి : భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఈనెల 27న జరగనున్న శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించే శ్రీ సీతారామచంద్రస్వామి వారి కల్యాణోత్సవానికి ఉపయోగించే పోచంపల్లి చేనేత పట్టువస్త్రాల తయారీ పనులను గురువారం ప్రారంభించారు.మిథిలా స్టేడియంలో ఏర్పాటు చేసిన శిల్పకళా శోభితమైన కళ్యాణ మండపంలో జరగనున్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణానికి ప్రత్యేకంగా ఈ పట్టువస్త్రాలను తయారు చేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా సికింద్రాబాద్‌కు చెందిన చేనేత కళాకారులు రామయ్య కళ్యాణానికి చేనేత పట్టువస్త్రాలను తయారు చేసి దేవస్థానానికి అందజేస్తున్నారు.ఈ ఏడాది కూడా శ్రీ సీతారామచంద్రస్వామి, లక్ష్మణస్వామి మరియు ఆంజనేయస్వాములకు సమర్పించేందుకు పట్టువస్త్రాల తయారీ పనులను ప్రారంభించారు. ఈ పనులను దేవస్థానం కార్యనిర్వాహక అధికారి కే. దామోదర్ రావు గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా చేనేత కళాకారులు పాల్గొని పట్టువస్త్రాల తయారీ పనులను ప్రారంభించారు.

భద్రాద్రి రామయ్యకు వైభవంగా నిత్యకల్యాణం

భద్రాచలం, మార్చి 12,ప్రజాజ్యోతి : భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో గురువారం స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యాహవచనం, కంకణదారణ, యజ్ఞోపవీతదారణ, జీలకరబెల్లం, మాంగల్యదారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనంను వైదిక సిబ్బంది నిర్వహించారు.

ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు

- జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు

కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 12,ప్రజా జ్యోతిభద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం నిర్వహించిన మొదటి సంవత్సరం కెమిస్ట్రీ పేపర్–I, కామర్స్ పేపర్–I పరీక్షలు జిల్లాలోని 37 కేంద్రాలలో నిర్వహించినట్లు తెలిపారు.మొత్తం 9,150 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 8,660 మంది హాజరయ్యారనీ ,490 మంది గైర్హాజరయ్యారు అని వెల్లడించారు. పరీక్షలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా జరిగాయని, మాల్ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని తెలిపారు.

డ్రగ్స్ వద్దు ఆరోగ్యం ముద్దు

- డ్రగ్స్ నియంత్రణకు అవగాహన సదస్సు
- డ్రగ్స్ నియంత్రణే ధ్యేయంగా విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ



అశ్వాపురం మార్చి 12 ప్రజా జ్యోతి దినపత్రిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం, పరిధిలోని ఎస్ కే టి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్న మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి, నార్కోటిక్ డిఎస్పి,బి. రమేష్ విద్యార్థులు డ్రగ్స్ మహమ్మారి, మాదకద్రవ్యాల బారిన పడకుండా వాళ్ల యొక్క దృష్టిని మళ్లించేందుకు పోలీసులు విద్యార్థులకు క్రీడా సామగ్రినైనా క్రికెట్ బ్యాట్లు, బాల్స్, వాలీబాల్ నెట్ లు వంటి క్రీడా వస్తువులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత తమ యొక్క సమయాన్ని క్రీడలు, చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, క్రీడల ద్వారా శారీరక – దృఢత్వానికి మానసిక వికాసానికి ఉల్లాసానికి ఎంతగానో దోహదం చేస్తాయి విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని తమ భవిష్యత్తు తమ చేతిలో ఉందని జీవితంలో డ్రగ్స్ అనే చీకటి కోణాన్ని రానివ్వకుండా మెరుగైన జీవితాన్ని ఏర్పాటు చేసుకోవాలని కోరినారు . ఈ కార్యక్రమంలో అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి, తహసిల్దార్ మనిధర్, మణుగూరు ఎక్సైజ్ సీఐ రాజిరెడ్డి, ఫారెస్ట్ రేంజ్ అధికారి ఉపేందర్, ఎస్సై రాజేష్, అశ్వాపురం ఉపసర్పంచ్ తుళ్లూరి ప్రకాష్, అంగన్వాడి సూపర్వైజర్ స్నేహ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం

- - అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ
- - పోలీస్ ఈగల్ ఫోర్స్ తెలంగాణ సంయుక్త ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలన పై సదస్సు

చంద్రుగొండ, మార్చి 13 ప్రజా జ్యోతిగంజాయి డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ అన్నారు. గురువారం చంద్రుగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల సదస్సులో భాగంగా జూలూరుపాడు సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ శ్రీ లక్ష్మీ, ఈగల్ ఫోర్స్ తెలంగాణ సీఐ శ్రీరామ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసన సభ్యులు పాల్గొని మాట్లాడారు. యువత గంజాయి డ్రగ్స్ కు దూరంగా ఉండాలన్నారు. చెడు వ్యసనాలకు బానిసలై ఉజ్వల భవిష్యత్తు అంధకారం చేసుకోకుడదని తెలిపారు. డ్రగ్స్ నివారణకు పోలీస్ డిపార్ట్మెంట్ అవిశ్రాంతంగా కృషి చేస్తోందన్నారు. సిఐ శ్రీలక్ష్మి, ఈగల్ ఫోర్స్ సీఐ రామ్ నాయక్ తహశీల్దార్ బి సంధ్యారాణి, సీడీపీవో సలోమని, డాక్టర్ వెంకట ప్రకాష్, ఎక్సైజ్ ఎస్ఐ రామకృష్ణ, ఎంపీడీవో కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ శర్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉప్పల్ రెడ్డి, ఏఎస్సై పాపయ్య హెడ్ కానిస్టేబుల్స్ ఆదినారాయణ, రవి, హైమత్, గ్రామ పెద్దలు మాలోత్ బోజ్యానాయక్ సారేపల్లి శేఖర్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు, పాల్గొన్నారు.

అన్యువల్ ఇంక్రిమెంట్ బేసిక్ అప్డేషన్ కోసం అడిట్ బృందం తనిఖీ

కొత్తగూడెం సింగరేణి, మార్చి 12 – ప్రజాజ్యోతి:ఏరియాలోని ఎన్సిడబ్ల్యూఏ ఉద్యోగులకు మార్చి నెలలో అర్హతను అనుసరించి అన్యువల్ ఇంక్రిమెంట్ బేసి క్ అప్డేషన్ కొరకు కార్పొరేట్ లోని ఆడిట్ డిపార్ట్మెంట్ వారిచే తనిఖీ చేయించడం జరిగింది. గతంలో ఈ అన్యువల్ ఇంక్రిమెంట్ ఆడిటింగ్ కార్పొరేట్ లోని కొత్తగూడెం రీజియన్ ఆఫీస్ కు వెళ్ళి ఆడిటింగ్ జరిగేది. ఇప్పుడు ఈ ప్రక్రియను కొత్తగూడెం ఏరియా ఆడిట్ డిపార్ట్మెంట్ వారు వచ్చి ఉద్యోగుల యొక్క అన్యువల్ ఇంక్రిమెంట్ మార్చి నెలసరి జీతంతో రావడం కోసం, ఎటువంటి జాప్యం జరగకుండా ఉండుట కొరకు ఇంటర్నల్ ఆడిట్ డిపార్ట్మెంట్ కొత్తగూడెం రీజియన్ వారే వారి యొక్క బృందంతో ఈ ఆడిటింగ్ ను కొత్తగూడెం ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్ నందు కొత్తగూడెం ఏరియాలోని మైన్స్ మరియు డిపార్ట్మెంట్ లలో పనిచేయు సంబంధిత క్లారికల్ సిబ్బందిని కాన్ఫరెన్స్ హాల్ లో సమావేశపరిచి వారి యొక్క మైన్స్, డిపార్ట్మెంట్ ఉద్యోగుల అన్యువల్ ఇంక్రిమెంట్ ను ఆడిటింగ్ చేయించడం జరిగింది. అలాగే ఆడిటింగ్ లో వ్యక్తపరిచిన సందేహాలను పరిష్కరిస్తూ తగిన సమయంలో సుమారు 1,400 మంది ఉద్యోగుల యొక్క బేసిక్ అప్డేషన్ ప్రపోజల్స్ ను ఆడిటింగ్ చేస్తున్నారు ఇందులో 216 మంది మంత్లీ రేటెడ్ ఉద్యోగులు ఉన్నారు. ఈ సంద్భంగా ఎజిఎం (పర్సనల్) మాట్లాడుతూ... కొత్తగూడెం ఏరియా ఉద్యోగులకు అన్యువల్ ఇంక్రిమెంట్ ఆలస్యం కాకుండా త్వరితగతిన చేయడానికి ఏరియాకు వచ్చిన కొత్తగూడెం రీజియన్ ఇంటర్నల్ ఆడిట్ బృందం వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఎజిఎం (పర్సనల్) తో పాటు ఐ.సుధీర్ డిజిఎం (ఫైనాన్స్) & ఇంటర్నల్ ఆడిట్, కొత్తగూడెం రీజియన్, సీనియర్ పిఓ ఎం.మురళి, ఇంటర్నెట్ అడిట్ డిపార్ట్మెంట్ సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ బి. వినేష్, వారి ఆడిటింగ్ బృందం అలాగే కొత్తగూడెం ఏరియాలోని మైన్స్, డిపార్ట్మెంట్ లలో పనిచేయు సంబంధిత క్లారికల్ సిబ్బందిని పాల్గొనడం జరిగింది.

వివాహిత అదృశ్యం- ములకలపల్లి స్టేషన్ లో కేసు నమోదు

ములకలపల్లి, మార్చి 12, ప్రజాజ్యోతి: వివాహిత అదృశ్యమైన ఘటన పై గురువారం ములకలపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయ్యింది. స్థానిక ఎస్సై మధుప్రసాద్ తెలిపిన వివరాల మండల పరిధిలోని నల్లవారిగూడెం గ్రామానికి చెందిన షేక్ మెహరినా అనే మహిళ గత నెల 16 వ తేదీన ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు బంధువులు, ఇళ్లలో వెతికిన ఆచూకీ లభించకపోవడంతో మెహరినా కుటుంబ సభ్యులు గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కిడ్నీలను కాపాడుకోవాలి

ఇల్లెందు, మార్చి 12, ప్రజాజ్యోతి: ప్రతి ఒక్కరూ కిడ్నీలను కాపాడుకోవాలని ఇల్లందు ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ హర్షవర్ధన్ అన్నారు. ప్రపంచ కిడ్నీ దినోత్సవం పురస్కరించుకొని గురువారం ఇల్లందు ఏరియా హాస్పిటల్ లోని డయాలసిస్ సెంటర్ నందు డిసిడిసి కంపెనీ ఆధ్వర్యంలో ఇల్లందు డయాలసిస్ పేషెంట్స్ తో కేక్ కటింగ్ చేశారు. డయాలసిస్ పేషెంట్స్ తీసుకోవలసిన జాగ్రత్తలు, ఆహారంలో పాటించవలసిన నియమాలు గురించి రోగులకున్న సందేహాలకు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల ఆర్ యంఓ డాక్టర్ రామ్ నివాస్, డిసిడిసి సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

డ్రగ్స్ వద్దు.. ఆరోగ్యం ముద్దు

- **మాదకద్రవ్యాల వ్యతిరేక చైతన్య ర్యాలీ, అవగాహన సదస్సు**

టేకులపల్లి, మార్చి12, ప్రజాజ్యోతి : మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో యువత చురుకైన పాత్ర పోషించాలని టేకులపల్లి ఎస్సై రాజేందర్ పిలుపునిచ్చారు. 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం టేకులపల్లి మండల కేంద్రంలో పోలీసు, ఎక్సైజ్ శాఖల ఆధ్వర్యంలో మత్తు పదార్థాల నిషేధంపై టేకులపల్లి, ముత్యాలంపాడు క్రాస్ రోడ్, బోడు, కొప్పురాయి లో భారీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈగల్ టీం ఎస్ఐ సందీప్ మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పోలీస్ – ఎక్సైజ్ శాఖలు పల్లె, మండలం,పట్టణం అని తేడా లేకుండా అన్ని ప్రాంతాలలో అవగాహన కల్పిస్తున్నాం అని ఆయన అన్నారు. 1908కు మీ చుట్టుపక్కల ఎవరైనా మత్తు పానీయాలు సేవించిన వార్ సేవించిన, విక్రయాలు జరిపిన, రవాణా చేసిన వారి వివరంగా పోలీస్కి తెలిపితే వారి విషయాలను గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణ, టేకులపల్లి ఎస్సై ఆలకుంట రాజేందర్, బోడు ఎస్ఐ పి. శ్రీనివాసరెడ్డి, నార్కోటిక్స్ ఎస్ఐ ఎల్. సందీప్, ఎక్సైజ్ ఎస్ఐ అచ్చారావు, విద్యార్థులు, యువతతో కలిసి ప్లకార్డులు ప్రదర్శిస్తూ టేకులపల్లి మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. టేకులపల్లి, ముత్యాలంపాడు క్రాస్ రోడ్, బోడు, కొప్పరాయి లో జరిగిన సదస్సులో నార్కోటిక్స్ ఎస్ఐ సందీప్ మాట్లాడుతూ.. ఒక్క క్షణం ఇచ్చే కిక్కు జీవితకాలపు శిక్షగా మారుతుందని హెచ్చరించారు. మత్తు పదార్థాలకు బానిసైతే కేవలం మీ ఆరోగ్యం మాత్రమే కాదు, మిమ్మల్ని నమ్ముకున్న కుటుంబాలు కూడా రోడ్డున పడతాయనీ. యువత తమ శక్తిని చదువు, క్రీడలు మరియు దేశాభివృద్ధికి ఉపయోగించాలి కానీ ఇలాంటి వ్యసనాలకు కాదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం డ్రగ్స్ ను ఉక్కుపాదంతో అణిచివేసేందుకు సిద్ధంగా ఉందని, ప్రతి ఒక్కరూ యాంటీ డ్రగ్ సోల్జర్ గా మారి సమాజాన్ని చైతన్యపరచాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలను వివరించే పోస్టర్లను ఆవిష్కరించారు. ఐయామ్ ఇన్ యాంటి డ్రగ్ సోల్జర్ అని రాసి ఉన్న కటౌట్ వెనుక నిలబడి ఫోటో దిగి విద్యార్థుల్లో ఉత్సాహం నింపారు. డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం టోల్ ఫ్రీ నంబర్ 1908 కు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు, ఎక్సైజ్ అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శిక్షణ కార్యక్రమంలో చైర్మన్, కౌన్సిలర్లు

ఇల్లెందు టౌన్, మార్చి 12, ప్రజాజ్యోతి: ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణపై కలెక్టర్ అంకిత్ ఆధ్వర్యంలో కొత్తగూడెం క్లబ్ నందు గురువారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఇల్లందు చైర్మన్, కౌన్సిలర్లు హాజరయ్యారు. పారిశుద్ధ్యం, విద్య, వైద్యం, డ్రగ్స్ నిర్మూలన, కౌన్సిలర్లపై కూడా బాధ్యత ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర దానియల్, వైస్ చైర్మన్ పెండేల రాజు, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలన అందరి బాధ్యత

- **సమిష్టి కృషితోనే డ్రగ్స్‌కు అడ్డుకట్ట – నార్కోటెక్ డీఎస్పీ శంకర్ యాదవ్**

ములకలపల్లి, మార్చి 12, ప్రజాజ్యోతి: మాదకద్రవ్యాల నిర్మూలన సమిష్టి కృషి తోనే సాధ్యమని నార్కోటెక్ డీఎస్పీ శంకర్ యాదవ్ అన్నారు. గురువారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మండలంలోని జగన్నాథపురం, ములకలపల్లి, పూసుగూడెం, సీతారాంపురం పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే ప్రధాన కూడళ్ల వద్ద ర్యాలీలు, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ శంకర్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మాదకద్రవ్యాల రహిత సమాజం నిర్మాణం కోసం "పిల్లల భద్రత – డ్రగ్స్‌కు అడ్డుకట్ట" అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. మత్తుకు బానిసలై యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. డ్రగ్స్ ఉగ్రవాదం కంటే ప్రమాదకరమని పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరి సహకారంతోనే డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించవచ్చని అన్నారు. ఎవరైనా గంజాయి వంటి మత్తు పదార్థాలను విక్రయించినా లేదా వినియోగించినా వెంటనే స్థానిక పోలీసులకు లేదా 1908, 100 టోల్‌ఫ్రీ నంబర్లకు కాల్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. అనంతరం విద్యార్థులకు క్రీడా సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ మధు ప్రసాద్, ఆర్ఐ భద్రు, ములకలపల్లి ఉప సర్పంచ్ పువ్వాల లాలితారావు, ఏసీడీపీఓ సీతారాములు, ఎక్సైజ్ ఎస్ఐ సరిత, సూపర్వైజర్ నాగమణి, పంచాయతీ కార్యదర్శులు ఇబ్రహీం, రవి, ఏపీఎం రామ్ కుమార్, ఎంఈఓ సత్యనారాయణ, పాఠశాలల ఉపాధ్యాయులు మరియు యువత పాల్గొన్నారు.

సుజాతనగర్, సీతంపేట, వేపలగడ్డ, సర్వరాం డ్రగ్స్ అవగాహన కార్యక్రమం

- **డ్రగ్స్ వాడటం చట్ట రీత్యా నేరం. ప్రవీణ్ కుమార్, వెంకటేశ్వర్లు, తహసీల్దార్**
- **డ్రగ్స్ పైన అవగాహన స్కూల్ లో మరియు ఊళ్ళల్లో**
- **గంజాయి గురించి ఇన్ఫర్మేషన్ ఉంటే 1908 టోల్ ఫ్రీ నెంబర్.**
- **24/7 అందుబాటులో ఉంటా. ఏ స్సై రమాదేవి**
- **యువత డ్రగ్స్ కి దూరంగా ఉండండి. చింతలపూడి సాయి**

సుజాత నగర్ ప్రజాజ్యోతి మార్చి 12 : మండలం లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ప్రోగ్రాంలో భాగంగా సుజాతనగర్ పోలీస్ ఆధ్వర్యంలో సుజాతనగర్ మండలంలోని సీతంపేట బంజర, సుజాతనగర్, వేపలగడ్డ మరియు సర్వారం గ్రామాలలో డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి తెలంగాణ నార్కోటిక్స్ బ్యూరో నుండి ఈగల్ టీం ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ మరియు వారి సిబ్బంది, చుంచుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, సుజాతనగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ రమాదేవి, సుజాతనగర్ ఎమ్మార్వో కృష్ణ ప్రసాద్ , ఎ ఓ నర్మద ,ఎం ఈ ఓ లీల , పి ఎచ్ సి డాక్టర్ రమేష్ , చింతలపూడి సాయి, ఎ ఎస్ ఐ శివాజీ గణేష్, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, ఎక్సైజ్ డిపార్ట్మెంట్, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా అదేవిధంగా డ్రగ్స్ వల్ల జరిగే అనర్థాలు డ్రగ్స్ సరఫరా లో పాల్గొంటే చట్టపరమైన చర్యల గురించి ఈ కార్యక్రమంలో అవగాహన కలిగించడం జరిగింది. కాబట్టి గంజాయి గురించి ఇన్ఫర్మేషన్ ఉంటే 1908 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియపరచగలరు. కార్యక్రమం అనంతరం గ్రామాల్లో ఉన్న యువతకు క్రికెట్ బ్యాట్లు మరియు వాలీబాల్ కిట్లను పోలీస్ డిపార్ట్మెంట్ తరఫున పంపిణీ చేయడం జరిగింది.

మాదకద్రవ్యాలు..భవిష్యత్తు.. అంధకారాలు

- డ్రగ్స్ కి నో చెప్పండి - సిఐ రాజు వర్మ
- మాదకద్రవ్యాలతో జీవితాలు ఛిద్రం- నార్కోటిక్ ఇంచార్జ్ విజయ్ కుమార్
- డ్రగ్స్ తో అనేక ఆరోగ్య సమస్యలు - డాక్టర్ హారిక

చర్ల, మార్చ్ 12: (ప్రజా జ్యోతి): చర్ల మండలంలో గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వ ప్రణాళికలో భాగంగా మండలంలోని కెవిన్ఆర్ ఫంక్షన్ హాల్ లో మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సును నిర్వహించారు .ఈ అవగాహన సదస్సు చర్ల మండల సిఐ రాజు వర్మ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా నార్కోటిక్ ఇంచార్జ్ విజయకుమార్, మండల తాసిల్దార్ శ్రీనివాస్ ,ఎంఈఓ రమణ, కొయ్యూరు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హారిక ,పంచాయతీ ఉపసర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు , ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ బాలాజీ ,చర్ల ఎస్ఐలు సర్సిరెడ్డి, కేశవ్ లు పాల్గొన్నారు .ఈ సందర్భంగా చర్ల సీఐ మాదకద్రవ్యాల అవగాహనపై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మాదక ద్రవ్యాలతో భవిష్యత్తు అంధకారంలోకి వెళుతుందని విద్యార్థి దశ నుంచి మాదకద్రవ్యాల వైపు మనం దృష్టి సారించవద్దని కొన్నిసార్లు మన చుట్టుపక్కల వాళ్లు కూడా మాదకద్రవ్యాలను అలవాటు చేసే ప్రయత్నం చేస్తారని వాటి జోలికి వెళ్లవద్దని భవిష్యత్తుని మీ జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. మాదకద్రవ్యాలు డ్రగ్స్ వినియోగం వలన మనలో విచిత్రమైన ప్రవర్తన కలిగి మత్తులో అనేక పొరపాట్లు చేస్తామని దానివలన జీవితం ప్రశ్నార్థకమవుతుందని మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడంలో ఉపాధ్యాయుల పాత్ర కూడా ముఖ్యమైనదని వారు కూడా తమ విద్యార్థులకు మాదకద్రవ్యాలపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులు చెడు మార్గం వైపు వెళ్లకుండా ఉండేలా బాధ్యత వహించాలని అన్నారు . నేడు అనేక సాంకేతిక మాధ్యమాలు సోషల్ మీడియా ప్రభావంతో విద్యార్థులు డ్రగ్స్ పై ప్రభావితం అవుతున్నారని వారి వలన వారు కలలు కన్నా భవిష్యత్తు చిన్న వయసులోనే ఆగిపోతున్నదని కావున అందరూ డ్రగ్స్ జోలికి వెళ్లవద్దని అన్నారు. ఈ సందర్భంగా నార్కోటిక్ ఇంచార్జ్ విజయ్ కుమార్ మాదకద్రవ్యాల పై అవగాహన కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మాదకద్రవ్యాలతో జీవితాలు ఛిద్రమవుతాయని స్కూలు దశ నుండి పలు రకాలుగా మాదకద్రవ్యాల వైపు మనల్ని ప్రభావితం చేసేవారు చుట్టుపక్కల ఉంటారని వాటి ప్రభావాలకు లొంగకుండా విద్యపై శ్రద్ధ చూపి అనుకున్న లక్ష్యాలను శ్రద్ధగా నేర్చుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కూడా డ్రగ్స్ మారక ద్రవ్యాల పై ఉక్కు పాదం వేసే దిశగా అనేక చట్టాలను తీసుకువచ్చిందని ఎవరైనా మాదకద్రవ్యాలతో డ్రగ్స్ తో దొరికినట్లైతే వారికి చట్టపరంగా జైలు శిక్ష విధించబడుతుందని వారి జీవితం నాశనం అవుతుందని రెండు సార్లు డ్రగ్స్ హెరాఇన్ , కొకైన్ , గంజాయి లాంటి మత్తు పదార్థాలతో ఎవరైనా పట్టుబడినట్లయితే వారికి నేరుగా ఉరి శిక్ష విధించే చట్టాలు కూడా ఉన్నాయని కావున మాదకద్రవ్యాల వైపు మనసు మళ్లించకుండా జాగ్రత్త పడాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. మాదక ద్రవ్యాల వలన మన శరీరంలో కలిగేటువంటి మార్పులను మెదడు గుండె మన శరీరపు అవయవాలలో అవి కలిగించే నష్టాలను చార్ట్ రూపంలో విద్యార్థులందరికి అర్థమయ్యే విధంగా వివరించారు . డ్రగ్స్ లో రెండు రకాలుగా ఉంటాయని సింథటిక్ డ్రగ్స్ న్యాచురల్ డ్రగ్స్ అని న్యాచురల్ డ్రగ్స్ చాక్లెట్స్ వంటి వాటిలతో ఉపయోగిస్తున్నారని సింథటిక్ డ్రగ్స్ లలో హెరాయిన్ లాంటి మత్తు పదార్థాలు ఉంటాయని వీటిని నిర్మూలనకు చట్టాలు ఉన్నాయని జేజే యాక్ట్, కోప్రా యాక్టివ్ లాంటి మాదకద్రవ్యాల నిర్మూలనకై చట్టాలు ఉన్నాయని అన్నారు .ఈ సందర్భంగా చర్ల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హారిక మాట్లాడుతూ యువత డ్రగ్స్ తీసుకోవడం వలన అనేక నష్టాలు పొందుతారని డ్రగ్స్ , గంజాయి హెరాయిన్ లాంటి మత్తు పదార్థాలతో మన చిన్న మెదడు పనిచేయటం మానేసి నియంత్రణ కోల్పోయి వివిధ రకాలుగా మనము ప్రవర్తించే అవకాశం ఉన్నదని దానివలన తమ ఆరోగ్యంతో పాటు చుట్టుపక్కల ఉన్న వారిని కూడా బాధపెట్టిన వారు అవుతారని కావున విద్యార్థులు మాదకద్రవ్యాల పై అవగాహన పెంపొందించుకుని వాటి వైపు దృష్టి సారించకుండా ఉండాలని అన్నారు.విద్యార్థి దశలో మనం అనేక మానసిక ఒత్తిళ్ళకు లోను అవుతామని వాటిని తట్టుకునే విధానంలో కొంతమంది మాదకద్రవ్యాలను వినియోగించుకొని ఆరోగ్య సమస్యలను కొనితెచ్చుకుంటారని మానసిక ఒత్తిళ్లను జయించడానికి ప్రతి ఒక్కరూ యోగా, స్విమ్మింగ్ ,మెడిటేషన్ ,పాటలు వినటం లాంటివి వ్యాయామాలను చేసినట్లయితే మానసిక ఒత్తిడిని తట్టుకొని ముందుకు సాగుతామని అన్నారు. మాదకద్రవ్యాల వినియోగం వలన కోపము, యాంగ్జైటీ, శ్రద్ధ లేకపోవడం, నిద్రలేమి, అధిక ఒత్తిడి కొన్నిసార్లు హార్ట్ ఎటాక్ వచ్చే ప్రమాదం కూడా ఉన్నదని డిప్రెషన్ లాంటి మానసిక వ్యాధులకు గురి అయ్యే అవకాశం ఉన్నదని అన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి పౌరులని చిన్న వయసు నుండి డ్రగ్స్ గంజాయి గుట్కా లాంటి మాదకద్రవ్యాలపై అవగాహన పెంపొందించుకొని మీ జీవితాల్లోకి అవి దరిచేరకుండా చూసుకునేలా ఉండి మీ బంగారు భవిష్యత్తు కి మీ లక్ష్య సాధనకు కృషి చేయాలని సమాజంలో చెడును ప్రోత్సహించేవారు ఉన్నారని వారిని వీలైనంత తొందరగా పక్కకు పెట్టాలని లేనిచో ఆ ఉచ్చులో చిక్కుకొని భవిష్యత్తు అంధకారంలోకి నెట్టివేయబడుతుందని అన్నారు .కావున అందరూ మాదకద్రవ్యాలను తమ దరికి చేరకుండా ఉండేలా చూసుకుని మీరు అనుకున్న లక్ష్యాలను శ్రద్ధగా క్రమశిక్షణగా నేర్చుకుని ఉన్నత స్థితికి చేరుకోవాలని అన్నారు ధూమపానం, డ్రగ్స్ ,గుట్కా, హెరాయిన్ లాంటి మాదక ద్రవ్యాలతో మన ఆరోగ్యం నాశనం అవ్వడంతో పాటు విచక్షణ కోల్పోయి అనేక వ్యాధుల బారిన పడతామని ముఖ్యంగా క్యాన్సర్ లాంటి ప్రమాదకర వ్యాధుల బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. అనంతరం కేవిన్ఆర్ ఫంక్షన్ హాల్ నుండి విద్యార్థులు అధికారులు మాదకద్రవ్యాల నిర్మూలనపై ర్యాలీ చేస్తూ అంబేద్కర్ సెంటర్ వద్ద మానవహారం గా ఏర్పడి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అధికారులు విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో చర్ల సిఐ రాజు వర్మ, ఎస్ఐ నర్సిరెడ్డి, ఎస్ఐ కేశవ్, మండల తాసిల్దార్ శ్రీనివాస్, ఎంఈఓ రమణ, చర్ల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హారిక, ఉప సర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు ,ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ బాలాజీ, నార్కోటికి ఇంచార్జ్ విజయకుమార్ ,గురుదేవ విద్యాలయం విద్యార్థులు ,రాహుల్ విజ్ఞాన్ విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, మండల ప్రజలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పాల్వంచలో కర్రీ పాయింట్ల పెరుగుదలపై ఆందోళన

- నాణ్యతలేని ఆహారంతో ప్రజల ఆరోగ్యానికి ముప్పు
- ఫుడ్ సేఫ్టీ అధికారుల పర్యవేక్షణ ఎక్కడ?

పాల్వంచ, మార్చి 12 (ప్రజాజ్యోతి): పారిశ్రామిక పట్టణంగా అభివృద్ధి చెందిన పాల్వంచలో ఇటీవలి కాలంలో కర్రీ పాయింట్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, చిన్న హోటళ్లు గల్లీ గల్లీకి పుట్టగొడుగుల్లా పెరుగుతున్నాయి. అయితే వీటికి సంబంధిత శాఖల నుంచి అనుమతులు ఉన్నాయా లేదా అన్న అంశం ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. సరైన నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా, పరిశుభ్రతను పట్టించుకోకుండా ఆహార పదార్థాలను విక్రయిస్తూ ప్రజల ఆరోగ్యంతో వ్యాపారం చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.పాల్వంచ పారిశ్రామిక మండలం కావడంతో వివిధ పరిశ్రమల్లో పనిచేసే వలస కార్మికులు ఇక్కడ అధిక సంఖ్యలో నివసిస్తున్నారు. సాయంత్రం సమయంలో వారు ఈ కర్రీ పాయింట్ల వద్ద కూరలు, పచ్చళ్ళు వంటి ఆహార పదార్థాలను కొనుగోలు చేస్తున్నారు. అలాగే పట్టణంలోని కళాశాలల్లో చదువుకునే విద్యార్థులు అద్దె గదుల్లో నివసిస్తూ వంట చేసుకునే పరిస్థితి లేకపోవడంతో ఈ కర్రీ పాయింట్లపై ఆధారపడుతున్నారు. ఈ పరిస్థితిని కొందరు వ్యాపారులు తమకు అనుకూలంగా మార్చుకుని అధిక ధరలకు, నాణ్యత లేని ఆహారాన్ని విక్రయిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు.ఇటీవల పాల్వంచలోని ఓ కర్రీ పాయింట్ వద్ద చికెన్ కర్రీ కొనుగోలు చేసిన కొందరు వినియోగదారులు మాంసం పూర్తిగా ఉడకకపోవడం వల్ల తిన్న వెంటనే చిన్నపిల్లలతో పాటు పలువురు విరేచనాలు, వాంతులతో ఆసుపత్రి పాలయ్యారని ఆరోపిస్తున్నారు. అలాగే కొన్ని కర్రీ పాయింట్లలో మిగిలిపోయిన చికెన్, మటన్ కూరలను మరుసటి రోజు మళ్లీ వేడి చేసి విక్రయిస్తున్నారని కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి.అలాంటి ఆహారం తీసుకున్న వారికి వాంతులు, విరేచనాలు, జ్వరాలు రావడంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు చెబుతున్నారు.ఇలాంటి పరిస్థితులు నెలకొన్నప్పటికీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఫుడ్ సేఫ్టీ అధికారుల పర్యవేక్షణ కనిపించడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అసలు జిల్లాలో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ఉన్నారా లేదా అనే సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి.ఇటీవల పాల్వంచ మార్కెట్ ప్రాంతంలోని ఓ స్వీట్ షాపులో పాడైపోయిన స్వీట్లు విక్రయించడంతో వాటిని తిన్న వ్యక్తి అస్వస్థతకు గురైన ఘటన కూడా వెలుగులోకి వచ్చింది. ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు సరైన చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఫుడ్ సేఫ్టీ అధికారులు తక్షణమే స్పందించి పాల్వంచ పట్టణంలోని కర్రీ పాయింట్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, హోటళ్లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

లొంగిపోయిన మావోయిస్టులకు రివార్డులు అందించిన జిల్లా ఎస్పీ

- రూ. 62.50 లక్షల విలువైన చెక్కుల పంపిణీ

కొత్తగూడెం, మార్చి 12 (ప్రజాజ్యోతి): నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీలో పనిచేస్తూ ఇటీవల కాలంలో జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయిన సభ్యులకు ప్రభుత్వం మంజూరు చేసిన రివార్డు నగదును చెక్కుల రూపంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ గురువారం పంపిణీ చేశారు. ఓఎస్డీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం 27 మంది లొంగిపోయిన మావోయిస్టులకు రూ.62,50,000 విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మావోయిస్టు పార్టీలో పనిచేసిన వారు సాధారణ జీవితంలోకి తిరిగి వచ్చేందుకు ప్రభుత్వం పునరావాస కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. లొంగిపోయిన సభ్యుల పునరావాసం కోసం ప్రభుత్వం అందించే రివార్డు నగదును వారికి అందజేస్తున్నట్లు చెప్పారు. మావోయిస్టు పార్టీ నాయకులు స్వార్థ ప్రయోజనాల కోసం అమాయక ఆదివాసీలను బలవంతంగా పార్టీలో చేర్చుకొని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేలా చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇకపై కూడా మావోయిస్టు పార్టీని విడిచిపెట్టి లొంగిపోయే వారికి జిల్లా పోలీసు శాఖ అన్ని విధాలుగా సహకరిస్తుందని తెలిపారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వం తరపున అందించాల్సిన పునరావాస ప్రయోజనాలు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (ఆపరేషన్స్) నరేందర్, ఆర్ ఐ (ఆపరేషన్స్) రవి తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రంగనాథ్‌ను అభినందించిన కేసీఆర్

ఇల్లెందు, మార్చి 12, ప్రజాజ్యోతి: టీబీజికెఎస్ నేత, రచయిత రంగనాథ్ రచించిన "ప్రాణం తీసిన పైసలు" బహుమతి కథల సంపుటిని తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ పరిశీలించి అభినందించారు. బుధవారం ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ ఈ పుస్తకాన్ని కేసీఆర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డితో కలిసి పుస్తకాన్ని ఆవిష్కరించారు. పుస్తకాన్ని పరిశీలించిన కేసీఆర్ రచయిత రంగనాథ్‌ను అభినందించారు. తెలుగు సాహిత్య వికాసానికి ఇలాంటి రచనలు అవసరమని, ముఖ్యంగా తెలంగాణ ఉద్యమంలో రచయితలు, కవులు, కళాకారుల పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న ప్రజావ్యతిరేక విధానాలపై మేధావులు గొంతు విప్పాలని సూచించినట్లు దిండిగాల రాజేందర్ తెలిపారు.

రైతులకు సన్న వరి సాగు సమగ్ర వ్యవసాయం పై శిక్షణ

కొత్తగూడెం, మార్చి 12 (ప్రజాజ్యోతి): లక్ష్మీదేవిపల్లి మండలంలోని గట్టుమల్ల రైతు వేదికలో ఆత్మ (ఆత్మ) ఆధ్వర్యంలో రైతులకు సన్న వరి సాగు మరియు సమగ్ర వ్యవసాయం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు ఆధునిక సాగు పద్ధతులు దిగుబడి పెంపు మార్గాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ భరత్ మాట్లాడుతూ సన్న వరి సాగులో పాటించాల్సిన విధానాలు, సమగ్ర వ్యవసాయ పద్ధతుల ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కరుణామయి, ఏఈఓలు లత, నవ్య, పవన్ పాల్గొన్నారు.

దమ్మపేట గురుకుల పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

- గురుకుల పాఠశాల వసతులపై తహశీల్దార్ రామ్ నరేష్ సమీక్ష

దమ్మపేట, మార్చి 12(ప్రజాజ్యోతి) : దమ్మపేట మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలను తహశీల్దార్ రామ్ నరేష్ గురువారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. పాఠశాలలోని మౌలిక వసతులు, విద్యార్థులకు అందుతున్న సదుపాయాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, హాస్టల్ సదుపాయాలు, తాగునీరు, పారిశుధ్యం వంటి అంశాలపై పాఠశాల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి భోజన నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యంగా ఉండాలని, వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని తహశీల్దార్ ఆకాంక్షించారు.

కుల మతాలకతీతంగా అందరూ సోదరభావంతో మెలగాలి - రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

పాల్వంచ, మార్చి 12, ప్రజాజ్యోతి: సమాజంలోని ప్రతి ఒక్కరు కులమతాలకతీతంగా అందరూ సోదర భావంతో జీవించాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాత పాల్వంచలోని మజీద్ – ఎ – మహ్మదీయ కమిటీ ఆధ్వర్యంలో కొత్వాల తో పాటు 47 వ డివిజన్ కార్పొరేటర్ గుర్రం వెంకటేశ్వర్లు పూలమాలలు, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అన్నీ కులాల సారాంశం ఒక్కటే అనీ, ప్రతీ ఒక్కరూ మానవత్వంతో మెలుగుతూ పేద వారికి సహాయపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ సభ్యులు షేక్ జానిమియా, ఎండి.ఇమామ్ , షేక్ ఖాజామియా, షేక్ ఖాయ్యుం, కరీం, షేక్ ఫాకీర్ షేక్ అజ్మత్ అలీ, షేకు యాకుబ్ అలీ, షేక్ జాకీర్, షేక్ యాకూబ్, షేక్ గుమ్ము, షేక్ బల్లు, షేక్ ఖాసీం, షేక్ రంజాన్ అలీ, షేక్ జానీ, వనమా సత్యనారాయణ, చిన్న పందు తదితరులు పాల్గొన్నారు.

నడిమిగూడెం జాతరలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక పూజలు

ఆళ్ళపల్లి. మార్చ12. ప్రజాజ్యోతి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలం నడిమిగూడెం గ్రామంలో అత్యంత వైభవంగా జరిగిన శ్రీ రాణా సురుడు (గడ్డికోమ రాజు) జాతరలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు జాతర శుభాకాంక్షలు తెలియజేశారు. జాతర మహోత్సవంలో స్థానిక ఎస్ ఐ. సోమేశ్వర్. స్టేషన్ సిబ్బంది. నాయకులు, ప్రజా ప్రతినిధులు. (మర్కోడు ఉపసర్పంచ్) వగల బోయిన సతీష్.పాయం సత్యనారాయణ, పడిగ సమ్మయ్య, వాసం శ్రీకాంత్.తెల్లం జానీ, ముప్పారపు రాము, వాసం శ్రీనాథ్.ఉల్లోజ్ భరత్, గుగ్గిల కాంతు, చంద్రయ్య, సుతారి కృష్ణ, చీమల శేఖర్ తదితరులు.గ్రామస్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి జాతరను అత్యంత భక్తిశ్రద్ధలతో, కోలాహలంగా నిర్వహించారు

చెడు వ్యసనాలకు దూరంగా ఉంటేనే యువతకు ఉజ్వల భవిష్యత్తు

- డ్రగ్స్ నిర్మూలనపై భారీ అవగాహన ర్యాలీ
- ఉచిత హెల్త్ క్యాంప్‌ను సందర్శించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

దమ్మపేట, మార్చి 12(ప్రజాజ్యోతి) : యువత చెడు వ్యసనాలు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటేనే వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం దమ్మపేట మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ అశ్వారావుపేట ఆధ్వర్యంలో నార్కోటెక్ అధికారుల నేతృత్వంలో డ్రగ్స్ నిర్మూలనపై దమ్మపేట ప్రధాన రహదారిపై భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని మాదక ద్రవ్యాల వినియోగాన్ని నిర్మూలించాలనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు.

›› డ్రగ్స్ దుష్పరిణామాలపై అవగాహన

ర్యాలీ అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నార్కోటెక్ అధికారులు విద్యార్థులకు డ్రగ్స్ వాడకం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, సామాజిక అనర్థాలు గురించి వివరించారు. మాదక ద్రవ్యాల వినియోగం వ్యక్తిగత జీవితాన్ని మాత్రమే కాకుండా కుటుంబాలను, సమాజాన్ని కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తుందని తెలిపారు. యువత తమ లక్ష్యాలపై దృష్టి పెట్టి చదువు, క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాలలో ముందుకు సాగాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పిలుపునిచ్చారు.

›› ఉచిత వైద్య శిబిరంలో ఎమ్మెల్యే

తదుపరి ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పట్వారి గూడెం ప్రభుత్వ వైద్యశాలలో నిర్వహించిన ఉచిత హెల్త్ క్యాంప్‌ను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఇలాంటి ఆరోగ్య శిబిరాలను వినియోగించుకుని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. వైద్యులు రోగులను పరీక్షించి అవసరమైన మందులు అందజేశారు. ఈ కార్యక్రమాలలో ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కాక రమేష్, దమ్మపేట ఉపసర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, టౌన్ అధ్యక్షుడు చిన్నశెట్టి చిట్టిబాబు, చిన్నశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, ఎమ్మార్వో రామ్ నరేష్, నార్కోటెక్ సీఐ విజయభాస్కర్ రెడ్డి, దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ అధికారులు, అంగన్వాడి సిబ్బంది, ప్రభుత్వ వైద్యుడు డాక్టర్ మణిదీప్, హెల్త్ అధికారులు, ప్రధానోపాధ్యాయురాలు ఉషా రాణి, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గృహ నిర్మాణ శాఖ పనితీరుపై జిల్లా కలెక్టర్ అంకిత్ సమీక్ష

కొత్తగూడెం కలెక్టరేట్: మార్చి 12:,ప్రజాజ్యోతి జిల్లాలో అమలు జరుగుతున్న గృహ నిర్మాణ కార్యక్రమాల పురోగతిపై జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద జిల్లాలో మంజూరైన ఇళ్ల సంఖ్య, ఇప్పటికే గ్రౌండింగ్ పూర్తయిన ఇళ్ల వివరాలు, స్లాబ్ లెవల్‌కు చేరుకున్న ఇళ్ల స్థితి, ఇంకా నిర్మాణం ప్రారంభం కాని లేదా పెండింగ్‌లో ఉన్న ఇళ్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులకు మంజూరైన ఇళ్ల నిర్మాణం వేగవంతం అయ్యేలా అధికారులు క్షేత్ర స్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రౌండింగ్ పూర్తైన ఇళ్లను త్వరితగతిన తదుపరి దశలకు తీసుకెళ్లి స్లాబ్ లెవల్ వరకు పనులు పూర్తి చేయాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఇళ్లకు సంబంధించి ఎదురవుతున్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించి నిర్మాణాలను ముందుకు తీసుకెళ్లాలని ఆదేశించారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పురోగతిపై కూడా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.మిగిలిన ఇళ్ల నిర్మాణాన్ని నిర్దేశిత కాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గృహ నిర్మాణ పథకాల ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే లక్ష్యమని, అందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు . ఈ సమాసంలో హౌసింగ్ పీడీ రవీంద్రనాథ్, గృహ నిర్మాణ శాఖ ఏఈలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మారక ద్రవ్యాల మహమ్మారిని తరిమి కొడదాం.

గుండాల. ప్రజా జ్యోతి. మార్చ్. 12. యువతను పట్టిపీడిస్తున్న మారకద్రవ్యాల మహమ్మారిని తరిమికొట్టాలని ఈగల్ సిఐ దిలీప్ గుండాల తాసిల్దార్ కాసిం గుండాల సీఐ తిరుపతి లు అన్నారు గురువారం మండలంలోని నరసాపురం తండా గుండాల గ్రామపంచాయతీ ఏపీ ఆర్ జె సి కాలేజీలో జరిగిన అవగాహన సదస్సులలో వారు మాట్లాడారు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలో జరిగిన వివిధ కార్యక్రమాలలో వారు మాట్లాడుతూ యువతను సన్మార్గంలో నడిపించడానికి ఇలాంటి సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని వీటి ద్వారా యువత విద్యార్థులు సన్మార్గంలో ప్రయాణించాలని కోరారు గంజాయి డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఎలాంటి చెడు అలవాట్లకు బానిసగా కాకుండా యువత నడవాలన్నారు చదువుతోపాటు క్రీడల్లో శ్రద్ధ వహిస్తూ చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు ఏజెన్సీలో యువత చదువుపై దృష్టిసాధించి ఉన్నత స్థాయికి చేరాలని తద్వారా తన కుటుంబంతో పాటు గ్రామానికి పేరు తేవాలన్నారు గుండాల ఎస్సై సైదా రహూప్. మాట్లాడుతూ యువత చెడు అలవాట్లను పక్కనపెట్టి క్రీడల్లో దృష్టి పెట్టి నడవాలని చెడు అలవాట్లను వదిలివేసి కుటుంబాలను పోషించడం తోపాటు సమాజ సేవ చేయాలని మద్యం సేవించి వాహనాలు నడపరాదని తగు సూచనలు సలహాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ పార్వతమ్మ పాఠశాల సిబ్బంది నారాయణ సత్యనారాయణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

పేద కుటుంబానికి సొంతింటి కల సాకారం

- లబ్ధిదారుల ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

దమ్మపేట, మార్చి 12(ప్రజాజ్యోతి): దమ్మపేట మండలం నాచారం గ్రామపంచాయతీ పరిధిలోని మర్రిగూడెం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తికావడంతో గృహప్రవేశ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులైన కిన్నెర మయూరి – వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. పేద ప్రజలకు సొంత ఇంటి కల కలగానే మిగిలిపోకుండా నిజం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చీకటి రమాదేవి, ఉపసర్పంచ్ కువారపు శామిని, హౌసింగ్ నియోజకవర్గం ఏఈ జి. రాము, గ్రామశాఖ అధ్యక్షుడు చీకటి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ యాపకుంట్ల వెంకమ్మ, ఎర్రగొర్ల రాధాకృష్ణ, మారబోయిన హరి బాబు, చీకటి ఆదినారాయణ, కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

గ్రామ ప్రజలకు చేరువలో రేషన్ దుకాణం

- చిన్నగొల్లగూడెంలో ప్రారంభించిన ఎమ్మెల్యే జారె

దమ్మపేట, మార్చి 12(ప్రజాజ్యోతి): దమ్మపేట మండలం చిన్నగొల్లగూడెం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ చౌకధరల దుకాణాన్ని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు బియ్యం సహా నిత్యావసర సరుకులు సులభంగా అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వం గ్రామంలోనే చౌకధరల దుకాణాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు చిన్నగొల్లగూడెం గ్రామ ప్రజలు రేషన్ సరుకుల కోసం సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామానికి వెళ్లాల్సి వచ్చేదని, దీనివల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారని చెప్పారు. ఇప్పుడు గ్రామంలోనే చౌకధరల దుకాణం ప్రారంభం కావడంతో ప్రజలకు ఎంతో ఉపశమనం కలుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కక్కిరాల రమేష్, చిన్నెట్టి యుగంధర్, దమ్మపేట జీసీసీ అధికారి భూక్య వెంకటేశ్వరరావు, ఉపసర్పంచ్ ముత్తిన రామకృష్ణ, యాట్ల శివ, గుర్రం మల్లేష్, మచ్చల శివ, ఆరుమూళ్ల పవన్ కుమార్, రావుల అప్పారావు, పూచి గోపి, మచ్చల పండు, రావుల రాంబాబు, తాళ్ళ శ్రీరామ్ మూర్తి, బంటు రంగా, కౌలూరి రాము, సంగసాని రాంబాబు, మచ్చల నాగరాజు, గన్నవరపు సాయి తదితరులు పాల్గొన్నారు..

నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ళు వరాల జల్లు

- సొంతింటి కల సాకరం కాంగ్రెస్ తోనే సాధ్యం : టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు

సుజాతనగర్ ప్రజాజ్యోతి మార్చ్ 12: సుజాతనగర్ మండలం గరీబ్ పేట గ్రామానికి చిలువేరు పుల్లయ్య నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు హాజరై లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఇందిరమ్మ ఇల్లు గూడు లేని నిరుపేదలకు వరాల జల్లు అని అన్నారు. నిరుపేదలను ఇంటి యజమానులను చేసే కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు సారథ్యంలో దానిని అంకితభావంతో జిల్లాలో నిర్వహిస్తున్నామని వెల్లడించారు. త్వరలోనే 2వ విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కార్యక్రమం ఉంటుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను మన రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ద్వారా ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రోహిణి,ఉప సర్పంచ్ రెడ్డి బోయిన వెంకన్న , ఎక్స్ ఎంపీటీసీ కసనబోయిన భద్రం, ఎక్స్ ఎంపీటీసీ శైలజ,జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు యండి కరీం పాషా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నర్సింగ్ బిక్షం,పెద్ద వెంకన్న, సైదులు,బైకాని ఉపేందర్,సుజాతనగర్ మండల ఓబీసీ అధ్యక్షులు కసన బోయిన లక్ష్మణ్, టౌన్ ఓబీసీ అధ్యక్షులు జయప్రకాష్,సోషల్ మీడియా అధ్యక్షులు బీరెల్లి వీరభద్రం,వార్డు సభ్యులు కట్టెబోయిన లింగమల్లు ,మాలోత్ రాజు, మరియు గ్రామస్థులు, బంధు మిత్రులు పాల్గొన్నారు.

వనవాసీకి దాతల సహకారం మరువలేనిది

- వనవాసీ గౌరవ సలహాదారు బివిఎస్ఎల్

చర్ల, మార్చి12: (ప్రజా జ్యోతి): చర్ల మండలంలో గురువారం వనవాసి పరిషత్ కి గుమ్మడి మదుసూదన్ రావు జ్ఞాపకార్థం ఆయన సతీమణి శ్రీదేవి విద్యార్థి నిలయంకు పరుపులు, స్టీల్ డ్రమ్ లను అందచేసారు. ఈ సందర్భంగా నిలయ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ అద్యక్షతన జరిగిన సమావేశంలో నర్సింహారావు మాట్లాడుతూ నిరుపేద ఆదివాసీ విద్యార్థులను ఇక్కడ చేర్పించి వారికి వసతితో పాటు విద్యను అందచేసి భవిష్యత్ కు బంగారుబాట వేస్తున్నామని వెల్లడించారు. వనవాసీ సంస్థ దాతల సహకారంతో నడుస్తుందని, దాతల సహకారం మరువలేనిదని పేర్కొన్నారు. ఇందుకు నిలయ కమిటీ సభ్యులు చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. వనవాసీ ప్రాంత మహిళా సహప్రముఖ్ పెద్దాడ ఆశాలత మాట్లాడుతూ గిరిజన వికాసం కొరకు దేశ వ్యాపితంగా సంస్థ విద్యార్థి నిలయాలతో పాటు గ్రామాలలో విద్యా కేంద్రాలను నిర్వహిస్తోందని వెల్లడించారు. శ్రీదేవి మాట్లాడుతూ వనవాసీ సంస్థకు తనవంతు సహకారం అందచేస్తానని, విద్యార్థుల చదువులకు సహకరించడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమం లో వనవాసీ జిల్లా సంఘటనా కార్యదర్శి కోరం సూర్యనారాయణ, నిలయ కమిటీ అధ్యక్షులు తాటి పాపారావు, ఉపాధ్యక్షుకు గోగికార్ రాంలక్ష్మణ్, సహ కోశాధికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, సభ్యులు శివరాజు కిషోర్, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి, సుధీర్ పాల్గొన్నారు.

కేసిఓఏ క్లబ్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

కొత్తగూడెం సింగరేణి, మార్చి 12 – ప్రజాజ్యోతి: సింగరేణి కొత్తగూడెం కేసిఓఏ క్లబ్ లో గురువారము నాడు సింగరేణిసేవా సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిలుగా జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, ఏసిఎంఓ డాక్టర్ ఎం.ఉష, విశిష్ట అతిథిగా 2 టౌన్ ఎస్ఐ మనీషా లు పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, మహిళలందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి అమూల్యమైన సందేశాన్ని తెలియచేసారు. ఈ సృష్టిలో స్త్రీ శక్తిని మించినది ఏమి లేదు అని, మహిళలు స్వయంకృషితో ఎదిగి కుటుంబ పోషణలో, పిల్లల అభివృద్ధిలో తమ వంతు కృషి చేయాలని కోరారు. ఉద్యోగం చేసే మహిళల కంటే గృహిణిగా రాణించే మహిళలు మరింత గొప్ప అని తెలిపారు. ఈ రోజుల్లో మహిళలు అంతరిక్షం నుండి భూగర్భ గనులలో అండర్ గ్రౌండ్ వరకు మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, సింగరేణి సంస్థ మహిళా సంస్థలోని మహిళా ఉద్యోగులతో పాటు సింగరేణి గృహిణులతో పాటు పరిసర ప్రాంత నిరుద్యోగ మహిళలు కూడా ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశం తో సింగరేని సంస్థ కంపెనీ వ్యాప్తంగా సింగరేణి సేవా సమితి ద్వారా ఎన్నోవృత్తి విద్యాకోర్స్ లను నిర్వహిస్తున్నది అని, ఈ వృత్తి శిక్షణా కోర్సులు నేర్చుకున్న మహిళలు తాము నేర్చుకున్న వృత్తి శిక్షణా ద్వారా యూనిట్లను నెలకొల్పుకొని తమతో పాటు మరి కొందరికి జీవనోపాది కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, ఏసిఎంఓ డాక్టర్ ఎం.ఉష, 2 టౌన్ ఎస్ఐ కుమారి మనీషా, డిజిఎం(పర్సనల్) కేసా నారాయణ రావు, కమ్యూనికేషన్ ఆఫీసర్ సుజ్ఞాన్, సేవా సెక్రటరీ మాధవీ స్వర్ణలత, సేవ కొ–ఆర్డినేటర్స్ కే.సుజాత, మునిలా రాజ్, పుష్ప లత, రమాదేవి, హిమ బిందు, మీనాక్షి దేవి, కోర్సు అధ్యాపకులు, సేవా సభ్యులు పాల్గొన్నారు.

ఏరియాలో స్ట్రక్చర్ కమిటీ సమావేశం

- గుర్తింపు, ప్రాతినిధ్య సంఘం సభ్యులతో అధికారుల సమీక్ష

కొత్తగూడెం సింగరేణి, మార్చి 12 – ప్రజాజ్యోతి: సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘం సభ్యులతో స్ట్రక్చర్ కమిటీ సమావేశాలు వేరు వేరు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు పాల్గొని మాట్లాడుతూ... ఈ సందర్భంగా గుర్తింపు, ప్రాతినిధ్య సంఘం యొక్క స్ట్రక్చర్ కమిటీ సభ్యులు అందజేసిన డిమాండ్లను జిఎం కమిటీ సమావేశంలో హాజరైనటువంటి సంబంధిత అధికారులతో చర్చించి వారి డిమాండ్ల యొక్క అమలుకు సాధ్య సాధ్యలను పరిశీలించారు. ఏరియా పరిధిలో పరిష్కరించదగిన డిమాండ్లను వీలైనంత తొందరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు గుర్తింపు సంఘం ఏఐటీయూసీ తో ఏర్పాటు చేసిన స్ట్రక్చర్ కమిటీ నందు కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ సెక్రటరీ వి. మల్లికార్జున రావు, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె గట్టయ్య, స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సందేబోయిన శ్రీనివాస్, పాల్గొన్నారు ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియుసి స్ట్రక్చర్ కమిటీ నందు వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, స్ట్రక్చర్ కమిటీ మెంబర్స్ , సకినాల సమ్మయ్య, టి. నాగార్జున పాల్గొన్నారు. యాజమాన్య ప్రతినిధులుగా ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, ఎజిఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, డిజిఎం(పర్సనల్) జి.వి. మోహన్ రావు, పద్మావతి ఖని ఏజెంట్ రామ్ భరోస్ మహాతో, డిజిఎం (ఈ&ఎం) ఏరియా వర్క్ షాప్ జే. క్రిస్టోఫర్, ఇంచార్జ్ ఎస్ఓటు జిఎం ఎం. వెంకటేశ్వర రావు, ఏరియా స్టోర్స్ ఇంచార్జ్ లక్షణమూర్తి, ఇంచార్జ్ ఆర్.సి. హెచ్.పి అజ్మీరా శ్రీనివాస్, ఎస్ఈ (ఐఈడి) కే.రాధా నాగభూషణం, ఇతర పర్సనల్ డిపార్ట్మెంట్ ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.